# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 2, ఫిబ్రవరి 2024 16 పేజీలు


- పంట దిగుబడిపై ఆశలు వదులుకున్న రైతులు
- వరిపైర్లకు తెగుళ్లు
- నీటి విడుదలకు నేడు రైతు సంఘం ధర్నా

# ఎండిన వరి పైర్లు



ప్రభాతవార్త సూర్యాపేట: తీవ్ర వర్షభావ పరిస్థితులు ఈ యాసంగిలో రైతులను తీవ్ర నష్టానికి గురిచేసింది. యాసంగి వరి పంటపై గంపెడు ఆశలు పెట్టుకున్న రైతాంగానికి నిరాశే ఎదురైంది. వాతావరణంలో మార్పుతో వరిపైర్లకు ఒక వైపు తెగుళ్లు సోకగా మరొక వైపు పంట దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి అదునులో యాసంగి వరి సాగు చేశారు. సాగర్ ఎడమ కాల్వ నీరు విడుదల చేస్తారేమోనని ఆశించారు. కాని పరిస్థితులు అందుకు భిన్నంగా తయారు కావడంతో ఏమి పాలుపోని పరిస్థితిలో ఉండిపోయారు. బోర్లు, బావులు, సాగర్ ఎడమ కాల్వ కింద సాగు చేసిన వరిపైర్లు ఎండి పోయాయి. పంట దిగుబడిపై ఆశలు వదులుకున్నారు. ఎకరానికి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు పెట్టుబడి పెట్టారు. రాత్రి వేళల్లో చలి తీవ్రంగా ఉండటం, ఉదయం వేళ్లలో పొగమంచు కురవడం ఆతరువాత ఉష్ణోగ్రతలు పెరిగి వాతావరణంలో ఒక్కసారిగా మార్పు ఏర్పడింది. దీంతో వరిపైర్లకు పలు రకాల తెగుళ్లు సోకాయి. జింక్‌లోపం తీవ్రంగా ఉంది.

2లో




## సర్పంచుల పదవీకాలం ముగిసింది...

# ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన

- రికార్డులు స్వాధీనం చేసుకున్న కార్యదర్శులు
- గురువారంతో ముగిసిన పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం
- నేటి నుండి ప్రత్యేకం

చిట్యాల రూరల్, ప్రభాతవార్త: పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గురువారం ముగిసింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకపోవడంతో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పల్లెల్లో పాలన అందించనున్నారు. ఈ మేరకు మండలం 18 గ్రామ పంచాయతీలు ఉండగా సర్పంచుల పదవీకాలం ముగియగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలకు తహశీల్లార్లు, ఎంపిడివోలు, వ్యవసాయాధికారులు, పశువైధ్యాధికారులు నాయబ్ తహశీల్దార్ ఎంపివోలను ప్రత్యేకాధికారులుగా నియమించగా మిగతా గ్రామ పంచాయతీలకు వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు గ్రామపంచాయతీల కార్యదర్శులు బుధవారమే సర్పంచులు, ఉపసర్పంచులు డిజిటల్ కీలు స్వాదీనం చేసుకున్నారు.

2వ పేజీలో...

## రూ.47.66లక్షల కోట్లతో

# కేంద్ర బడ్జెట్ ఆమోదం

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



నల్లగొండ , ప్రభాతవార్త : రెండు నెలల్లో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా ప్రధాని మోదీ సర్కారు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఎలాంటి వాతలు, ధరల పెంపు లేకుండా ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ అకౌంట్ పద్దును పార్లమెంట్‌లో గురువారం ప్రవేశపెట్టారు. బడ్జెట్ పరిమాణం మొత్తం రూ.47.66లక్షల కోట్లు కాగా, వివిధ మార్గాల ద్వారా ఆదాయం రూ.30.80లక్షల కోట్లుగా అంచనా వేశారు. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుత ప్రగతిని సాధించబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. సుమారు గంటన్నరపాటు ఎలాంటి పేపర్లు లేకుండా డిజిటల్ ట్యాబ్‌తో బడ్జెట్ ప్రసంగం చదివారు. ఈ బడ్జెట్‌పై జిల్లాలో వివిధ వర్గాల నుంచి భిన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి.

2వ పేజీలో...




# ఎండిన వరి పైర్లు

మొదటి పేజీ తరువాయి

తెగుళ్లు సోకుతుండటంతో రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి మందులను పిచికారి చేస్తున్నారు. అయినప్పటికి అదుపులోకి రావడం లేదు. యూరియా అధిక వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అయినప ్పటికి తెగుళ్లు అదుపులోకి రాకపోవడం, వరిపైర్లు ఎండిపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తుంది. ప్రధానంగా భూగర్భ నీటిమట్టం రోజురోజుకు తగ్గుతుంది. బోర్లు, బావులు నిర్మించినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. అదనంగా పెట్టుబడి పెరుగుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం కలగడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటనలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అధికారుల సూచనలు పాటించినప్పటికి సరిపడ నీరు అందకపోవడంతో పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. ఈ యాసంగిలో వర్షాభావ పరిస్థితులతో వరిసాగు విస్తీర్ణం తగ్గించారు. వందల ఎకరాలు బీళ్లుగా ఉన్నాయి. బోర్లు, బావులు, చెరువుల ఆధారంగా వరిసాగు చేశారు. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో వరిపైర్లు ఎండిపోయాయి. పశువుల మేతకు కూడా ఉపయోగపడే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. వానాకాలంలో కొన్ని రోజుల పాటు సాగర్ ఎడమ కాల్వ నీరు విడుదల చేయడంతో మోటార్లు ఏర్పాటు చేసుకుని వరి పోలాలకు నీరు పారించారు. యాసంగిలో పరిస్థితులు అనుకూలించక పోవడంతో వరిపైర్లు ఎండిపోతున్నాయి. నేడు నాగార్జునసాగర్ ఎస్ఈ కార్యాలయం ముందు వరి పంటకు సాగర్ నీరు విడుదల చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చెపట్టనున్నారు. అధిక సంఖ్యలో రైతులు వచ్చి విజయవంతం చేయాలని రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతు సంఘాల నాయకులు విన్నవించారు. మోటార్లను ఏర్పాటు చేసుకున్నప్పటికి చివరి భూములకు నీరు అందందని రైతులు అంటున్నారు.

# ముగిసిన సర్పంచ్‌ల పదవీకాలం

## నేడు బాధ్యతలు చేపట్టనున్న ప్రత్యేకాధికారులు

**నడిగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** సర్పంచుల పదవీకాలం గురువారంతో ముగిసింది. పదవీకాలాన్ని పొడిగిస్తారని ఆశించినప్పటికి ప్రభుత్వం ఇంత వరకు ప్రకటించకపోవడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది. ఇప్పటికే ప్రత్యేకాధికారుల జాబితాను సిద్ధం చేసి ఉంచారు. నేడు ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల తరువాతే గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తుంది. బకాయి పడ్డ బిల్లులు ఇవ్వాలని కొద్దిరోజులుగా సర్పంచులు చేస్తున్న ప్రయత్నం నేటికి అమలు జరగలేదు. పదవీకాలం కూడా పూర్తి అయింది. బకాయిలు పడ్డ బిల్లుల పరిస్థితి ఏలా ఆవేదన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా సర ్పంచ్‌ల నుండి చెక్‌బుక్‌లు, డిజిటల్ సంతకాల కీలను, రికార్డులను వెంటనే సా ్వధీనం చేసుకోవాలని ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను ఆదేశించింది. లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. నేడు విధుల్లో చేరనున్న ప్రత్యేకాధికారులకు డిజిటల్ సంతకాల కీలను ఇవ్వనుంది. ఇంతకు ముందు సర్పంచ్‌లకు, ఉపసర ్పంచ్‌లకు జాయింట్ చెక్‌పవర్ ఉండగా ఇక నుంచి ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శికి జాయింట్ చెక్‌పవర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏది ఏమైనప్పటికి నేటి నుంచి గ్రామాలల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది.

## వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలకు 13 మంది ప్రత్యేక అధికారులు

**వలిగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. వలిగొండ మండలంలోని 37 గ్రామపంచాయతీలకు 13 మంది గెజిటెడ్ అధికారులను నియమించడం జరిగింది. వలిగొండకు పీఆర్‌ఏఈ సుగుణాకర్‌రావు, కెర్చిపల్లి, మొరిపాలిక, వెల్వర్తి గ్రామాలకు ఎంపీడీఓ గీతారెడ్డి, గొల్నేపల్లి, నాగారం, నెమలికాల్వ గ్రామాలకు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, దుప్పలి, ముద్దాపురం, నర్స పురం గ్రామాలకు ఎంపీఓ కెదారెశ్వర్, లోతుకుంట, నర్స య్యగూడెం, లింగరాజుపల్లి గ్రామాలకు నయాబ్ తహసిల్దార్ బి.పల్లవి, గోకారం, సంగం, వర్కట్‌పల్లి గ్రామాలకు ఏఈ పీ.రాజశేఖర్ రెడ్డి, ఆర్రూర్, జంగారెడ్డిపల్లి, ఎం.తుర్కపల్లి గ్రామాలకు మండల పశువైద్యాధికారి రాం మోహన్ రెడ్డి, పులిగిల్ల, సుంకిశాల, దాసిరెడ్డి గూడెం గ్రామాలకు పశువైద్యాధికారి సంధ్య, గుర్నాత్‌పల్లి, గూడం గ్రామాలకు పశువైద్యాధికారి సంధ్య, గుర్నాత్‌పల్లి, వేములకొండ, వెంకటాపురం గ్రామాలకు నీటి పారుదల శాఖ ఏఈ, ఎదుల్లగూడెం, పొద్దుటూరు, టెకులసోమారం గ్రామాలకు నిటిపారుదల శాఖ ఏఈ దివ్య, చిత్తాపురం, గొపరాజుపల్లి, జాలుకాల్వ గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ కిర్మాయి, అక్కంపల్లి, మాందాపురం, నావాళ్లగూడం, కంచనపల్లి, పహిల్వాన్ పురం, రెడ్లరేపాక గ్రామాలకు నీటిపారుదల శాఖ ఏఈ శిల్పాలను నియమించడం జరిగింది.



# అడవుల్లో చెత్తా చెదారం ఏమిటో ..?

- -భక్తులకు వద్ద వసూళ్ళకు దిగిన ఉన్నతాధికారులు
- -ఆ డబ్బులన్ని ఏం చేస్తున్నట్లో .. అధికారుల దురాఘతం
- -అడవిలో చిన్న పొయ్యి రూ.50, పెద్ద రూ.100లు వసూళ్ళు?
- -ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన తెర వెనుక బాగోతం
- -బహిర్గతంగా చెక్‌పోస్టులలో వాహనాల వద్ద వసూలు

మేడారం, ప్రభాతవార్త :

అడవుల్లో చెత్తాచెదారం పడ వేయడం అటు ఉంచితే పర్యా వరణానికి నష్టం వాటిల్లుతుందని చెప్తున్న ఫారెస్టు అధికారుల అంతర్యం ఏమిటో అని పలువురు భక్తులు, పలు గ్రామాల ప్రజాప్రతి నిధులు ప్రశ్నిస్తున్నారు. పస్ర నుండి మొదలుకొని మొండ్యాల తోగు, జలగలంఛ, తాడ్వాయం సమీపంలో కామారం సమీపంలోని సారలమ్మ గుడి అడవిలో తాడ్వాయి మేడారం మధ్యలో అటవి ప్రాంతంలో వంటవార్పు చేసుకునే భక్తులు వ్యర్థ పదార్థాలను వదిలివేస్తున్నారు. అంతే కాకుండా తినగా మిగిలిన పదా ర్థాలు, మేకలు, కోళ్ళ చర్మలు, ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు వదిలివేసి వెళ్తున్నారు. దీంతో అటవీ ప్రాంతం అంతా పారిశుధ్య కాలుష్యం వెద జల్లబడి ఉంటుంది. ఈ క్రమంలో పర్యా వరణానికి విఘాతం వాటిల్లుతుందని, మానత మనుగడకు దోహదపడే అడవులు కాలుష్యమయం అవుతు న్నాయని, ఫారెస్టు అధికారులు చెప్తున్నారు. అటవీలో పడవేసే చెత్తాచెదారాన్ని తొలగించేందుకు కూలీలను ఏర్పాటు చేసినట్లు వాళ్ళతో చెత్తాచెదారాన్ని ఏరివేస్తున్నామని చెప్తున్నారు. అది ఎంత వరకు సాధ్యపడుతుందో ఆశ్చర్యం వేస్తుంది. ఇదిలా ఉండగా మొండ్యాలతోగు, కామారం సమీపంలోని మేడారం వెళ్ళే రోడ్డుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా అడవిలో వంట వార్పు చేసుకుని మేడారం వచ్చిన భక్తుల వద్ద చిన్నపొయ్యిలు ఏర్పాటు చేసుకున్నట్లయితే రూ.50లను, పెద్ద పొయ్యి పెట్టి వంటలు చేసుకున్నట్లయితే రూ.100లను అడుగుతున్నారని భక్తులు అంటున్నారు. భక్తులు వంటవార్పు కోసం అడవిలో విడిది చేయగా పడవేసిన వ్యర్థపదార్థాలను, ప్లాస్టిక్ కవర్‌లను పడవేస్తున్నట్లు, అందుకోసమే ఈ డబ్బులను పర్యాటకుల దగ్గర వసూలు చేస్తున్నామని తెలుపుతున్నారు. కానీ అడవుల్లో భక్తులు పడవేసిన చెత్తాచెదారాన్ని తొలగించడం లేదు. ఎక్కడి చెత్తా అక్కడే వెదజల్లబడి ఉంటుంది. ఇప్పటికైనా పర్యాటకుల వద్ద నుండి వసూళ్ళ చేసిన డబ్బులతో అడవిలో పడవేసిన చెత్తాచెదారం తొలగించాలని కోరుతున్నారు.

## ఫుడ్ సెప్టి అధికారులతో దుర్భాషలాడిన కిరాణ యాజమానిపై

# కేసు నమోదు

**వలిగొండ ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హోటల్స్, కిరాణా షాపులపై గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీలో భాగంగా మణికంఠ కిరాణా షాపులో తనిఖీ నిర్వహిస్తుండగా అధికారులను షాపు యాజమాని చీకటిమల్ల మణికంఠ, అతని తండ్రి నాగభూషణం అడ్డగించి, మీరు ఎవరని ప్రశ్నించగా ఫుడ్ సెప్టి అధికారులనమి తెలిపిన విధులకు అటంకం కల్పించారు.

యజమానితో మేము దళిత మహిళా అధికారలము అని చెప్పిన కూడా అసభ్యపదజాలంతో దూశించి అవమానపరిచారని డీసీపీ, స్థానిక ఎస్‌ఐకి సమాచారం అందించగా ఎస్ఐ డీ.మహేందరలాల్ సంఘటన స్థలానికి చెరుకొని అధికారులకు సహకరించారు. అనంతరం అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగింది. అధికారులు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుడ్ సెప్టి జోనల్ అధికారిని జ్యోతిర్మయి, యాదాద్రి భువనగిరి జిల్లా అధికారిని పి.స్వాతిలు విలేఖరులతో మాట్లాడుతూ.. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కిరాణశాపు నిర్వహిస్తూ తనిఖీ వచ్చిన అధికారినిలపై దురుసుగా, అసభ్య పదజాలంతో దూశించిన యజమానిపై కేసు నమోదు చేసి శిక్షించాలని అన్నారు. ప్రతి వ్యాపారి అధికారులకు సహకరించాలని కోరారు.

# సర్పంచుల పదవీకాలం ముగిసింది... ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన

మొదటి పేజీ తరువాయి

గ్రామ పంచాయతీలకు సంబంధించిన రికార్డులన్నింటిని తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారికి శుక్రవారం ఉదయం బాధ్యతలు తీసుకోవాల్సి ందిగా ప్రభుత్వం అదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎంపిడివోలు, ఎంపివోలకు ప్రత్యేకపాలనపై ఉన్నతాధికారులు దిశానిర్ధేశం చేశారు.

### బిల్లుల పెండింగులపై ఆందోళన...

ఐదేళ్ళ క్రితం సర్పంచులుగా గెలుపొందిన వారు మొదట్లో ఉత్సా హంగా ఉన్నప్పటికి ప్రభుత్వం సరిగ్గా నిధులు విడుదల చేయకపోవడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అనేక మంది సర్పంచులు అప్పులపాలయ్యారు. పదవీకాలం ముగిసేలోపు బిల్లులు వస్తాయని ఆరు నెలలుగా ఎదురు చూసిన సర్పంచులకు నిరాశే మిగిలింది. గత అయిదేళ్ళలో పల్లెల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. డంపింగ్ యార్డులు, సిసిరోడ్లు, సెగ్రిగేషన్ షెడ్లు, వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. పల్లె ప్రగతిలో పల్లెప్రకృతివనాలు మొక్కలు కొనుగోలు చేసినాటారు. కొన్ని గ్రామాల్లో పారిశుద్యం, సిమెంట్ రహదారులు, మురుగు కాలువలు మరమ్మతులు, మొరం పసుంది సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికితోడు ప్రత్యేక అభివృద్ధి నిధులు, డిఎంఎఫ్‌టి, ఉపాధిహామీ కింద చేసిన సిసి రోడ్లు బిల్లులు గత కొన్ని నెలలుగా రావడం లేదు. ప్రధానంగా పారిశుద్య సిబ్బంది వేతనాలు కొన్ని నెలలుగా సక్రమంగా చెల్లించడం లేదు. ప్రభుత్వం అడపా దడపా విడుదల చేసే నిధులను అధికారులు మందుగానే విద్యుత్ బిల్లులు, సిబ్బంది వేతనాలు, ట్రాక్టర్ నెలసరి వాయిదాలు చెల్లించడంతో దాదాసు సగం గ్రామ పంచాయతీలకు నాయాపైసా మిగలడం లేదు. పెద్ద గ్రామ పంచాయతీల్లో కనీసం తమ పదవీకాలం ఆరు నెలలు పొడగిస్తే బిల్లులు వస్తాయన్నా ఆశలో ఉండగా ప్రత్యేకాధికారులకు నియమించడంతో అవకాశం లేకుండా పోయింది.

### సమస్యలు పరిష్కారమయ్యేనా....!

పల్లెల్లో పారిశుద్ద్యం పనులు, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా వంటివి నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను సర్పంచులు,కార్యదర్శుల సహకారంతో వీటిని ఎప్పటికప్పుడు పరిష్కరించారు. ప్రత్యేకాధికారుల పాలనలో అధికారితో పాటు కార్యదర్శి ఆమోదంతో అవసరమైన పనులు చేయాల్సి ఉంటుంది. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు ఒకటికి రెండు సార్లు చెబితేనే సమస్యలు పరిష్కారమయ్యేవని, ఇతర ప్రాంతాల్లో ఉండే అధికారుల పాలనలో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఇక మాజీలే....

అయిదేళ్ళు ప్రజలతో మమేకమై అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించిన సర్పంచులు మాజీలుగా మారనున్నారు. తాజా మాజీలుగా మారనున్న సర్పంచులకు పర్సన్ ఇంచార్జి బాధ్యతలు అప్పజెప్పాలని ప్రభుత్వానికి విన్నవించినా ప్రత్యేక పాలనవైపు మొగ్గుచూపింది. ఎన్నో సమస్యలు, గ్రామ ప్రజల పంచాయతీలతో బిజి బిజీగా అయిదేళ్ళు ప్రజల మధ్య ఉంటూ పరిపాలన చేసిన సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఓ వైపు ప్రశంసలు, మరోవైపు చీత్కారాలతో వారు కుటుంబాలతో గడిపిన రోజుల తక్కువేనని చెప్పొచ్చు. పించన్ రాకున్న వీధి దీపం వెలగకపోయినా, మురుగుకాలువ నిర్వహణ సరిగా లేకున్నా రహదారులు అధ్వానంగా ఉన్నా వెంటనే గుర్తొచ్చేది సర్పంచే పంచాయతీలలో అశించినంత నిధులు లేకపోవడంతో కొంత నిరాశలో ఉండిపోయారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బకాయిలు చెల్లించడంతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. ఇతర పార్టీల మద్దతుతో గెలుపొందిన చాలా మంది సర్పంచులు అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నా ఆశించిన మేరకు పనులు జరగకపోవడంతో కొంత నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సిసి రహదారుల నిర్మాణాలు పూర్తిచేయించిన కొంత మంది సర్పంచులకు బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని కోరుతున్నారు.

# బీజేపీ కార్పోరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం






ః జూలకంటి రంగారెడ్డి

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1:

కేంద్ర బీజేపీ కార్పోరేట్ మతతత్వ విధానాలను దిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాపై చార్జిషీట్ ప్రకటించాలని సీపీఐ ఏం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే 125 దేశాల్లో ఆకలిలో భారత్ 11 స్థానంలో ఉందని, మానవాభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 137 స్థానంలో ఉందని అవేదన వ్య పరిచారు. బీజేపీ నరేంద్ర మోదీగ విధానాల వల్ల కార్పోరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయని పేదల వాస్తవ ఖదాయం 11 శాతానికి పడిపోయిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తుందని ఉహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ము తున్నదని అవేదన వ్యక్త పరిచారు. 2014లో స్వామినాధనన కమిటీ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పీ చెల్లిస్తానని హామీని బీజేపీ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రూపుమాపి 12, 14 గంటలు చేసే విధంగా చట్టాలు తీసు కొస్తుందన్నారు. 44 కార్మిక చట్టాలని నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికుల శ్రమ దోపిడి చస్తూ కాపోరేట్ సంస్థలకి కొమ్ముకాస్తుందని అవేదన వక్తపరిచారు. ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు టీఆర్ఎస్‌కెవీకి 300 మంది కార్మికులు రాజీనామా చేసి బషీర్ అధ్వర్యంలో సీఐటీయులో చేరగా వారికి కండువాలనుకప్పి ఘనంగా స్వాగతించారు. అదే విధంగా హాలియా పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, నాయకులు ఎస్.కె. బషీర్, కత్తి శ్రీనివాస రెడ్డి, దుబ్బా రామచంద్రయ్య, కందుకూరు కోటేష్, వనమాల కామేశ్వర్, కోమల గురవయ్య, బొడ్డు లింగయ్య, చిలుముల దుర్గయ్య, రేవల్లి వెంకటేశ్వర్లు, ఎస్.కె. చాంద్‌పాషా, తదితరులు ఉన్నారు.

## మెగావత్ వెంకటేశ్వర్లును పరామర్శించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1:



అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన డీసీపీ మెగావత్ వెంకటేశ్వర్లునాయక్ కుమారుదు మెగావత్ చంద్రతేజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో గురువారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా చంద్రతేజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యాక్షులు కర్నాటి లింగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమావత్ శంకర్‌నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పల్లెల్లో సర్పంచుల ప్రత్యేక ముద్ర...

### గురువారంతో పూర్తయిన సర్పంచుల పదవీకాలం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:



గ్రామ సర్పంచ్‌ల ఐదేళ్ళ పదవీకాలం గురువారంతో ముగిసింది. 2019 ఫిబ్రవరి 1న బాధ్యతలు చేపట్టిన వీరంతా గ్రామాభివృద్ధిలో తమదైన ముద్ర వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మంజూరైన నిధులతో పనులను చేపట్టారు. నూతన పంచాయతీ రాజ్ చట్టంలో నిబంధనల మేరకు నడుచు కుంటూ పల్లెల్లో నిత్యం పచ్చదనం, పారిశుద్యం ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడంతో పాటు ప్రజలు మౌలిక వసతులు తీర్చడంలో ఎంతో కృషి చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి సక్రమంగా నిధులు విడుదల కావడంతో వారితో అసంతృప్తి నెలకొంది. అరకొర అధికారులతో చేసిన పనులకు బిల్లులు అందక నిరాశ తప్పలేదు. కానీ అందుబాటులో ఉన్న నిధులతో పనులు చేశారు. గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశాం. అప్పులు తెచ్చి పనులు చేశాం ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కావడం లేదు. ప్రభుత్వం స్పందించాలి. పలువురు సర్పంచులు, చిట్యాల మండలం.

## చీకటిగూడెం సర్పంచ్‌కు ఘన సన్మానం

కేతేపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం మొదటి గ్రామపంచాయతీ మోట వెంకటేశ్వర్‌రావును గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. నేటితో పదవి కాలంలో ముగియనుండడంతో సర్పంచ్‌ను గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులను మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా చీకటిగూడెంలో గ్రామపంచాయతీ ఏర్పడి నందున మొదటి సర్పంచ్‌కు అనేక సమస్యలు ఎదురెల్లినాను తనదైన శైలిలో వాటన్నిటిని సర్పంచ్ పరిష్కరించాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో యంపిపి పి.శేఖర్, పిఎసిఎస్ హరికృష్ణ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, చీకటిగూడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాలకు కార్పొరేట్ వర్గాలకు మేలు చేసే బడ్జెట్


### నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి

**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా సంపన్న వర్గాలకు కార్పొరేట్ వర్గాలకు మాత్రమే మేలు చేసే విధంగానే బడ్జెట్ ఉన్నదని రైతులకు మద్దతు ధర గాని కార్మికులకు ఈ బడ్జెట్‌లో ఏ మాత్రం కూడా పేర్కొనలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి ఎలాంటి కేటాయింపులు బడ్జెట్‌లో లేదని పేర్కొన్నారు. పూర్తిగా ఈ బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ కాదు అని సిపిఐ జిల్లాకార్యదర్శి నెల్లికంటి సత్యం పేర్కొన్నారు



## ఎస్సైకు స్వాగత శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అంతిరెడ్డికి మండల షాపు అసోసియేషన్ సభ్యులు స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.గురువారం ఆయనను శాలువాలతో సన్మానించి మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం పట్ల అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బోడ వెంకన్న, ఉపాధ్యక్షుడు కొప్పు అంజన్ ,ప్ర.కార్యదర్శులు బోయపల్లి శ్రవణ్, పసునూరి శివరాం, బెల్లి దశరథ, చొల్లేటి శ్రీనివాస్ చారి, రమేశ్ రెడ్డి, లింగస్వామి, కనకారావు, మహేందర్, రమేష్, రవి, వెంకన్న, సంతోష్, వీర కుమార్, మల్లేష్, వెంకన్న, రేణు కుమార్ , బీరువాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఆఫీస్‌లో రేషన్ డీలర్ల మీటింగ్

కేతేపల్లి ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:



జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు కేతేపల్లి మండలంలోని తహశీల్దార్ ఆఫీస్‌లో రేషన్ డీలర్ల మీటింగ్ నిర్వహించి రేషన్‌కార్డులకు ఈ కెవైసి గురించి ప్రజా పంపిణీ సరుకుల డిస్ట్రిబ్యూషన్ గురించి డీలర్లకు వివరించారు. కార్డుదారులు ఈ కెవైసి అప్డేట్ చేసుకొనుటకు 28.02.2024 నమోదు చేసుకొనుట కొరకు చివరి అవకాశం ఉన్నదని తెలియచేసినారు. ఈ మీటింగ్‌లో తహశీల్దార్ యన్.మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ఆర్.జ్యోతి, మరియు డిప్యూటీ తహశీల్దార్ యస్.దివ్య మరియు డీలర్ల డివిజన్ మరియు మండల అధ్యక్షులు పులిచింత సత్తిరెడ్డి, మండల కార్యదర్శి కాసర్ల వెంకట్‌రెడ్డి, ఐఎంజి కార్యదర్శిసిహెచ్. అంబిక మురళి, డీలర్లు సిహెచ్ కృష్ణయ్య, బి. శ్రీదేవి, ఎ.పద్మ, జె.ఆంజనేయులు, వై.నర్సయ్య, యన్. పాపమ్మ, సిహెచ్. నరహరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ఎ.పి.లింగోటం గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను కోరారు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బైరెడ్డి వెంకట్ రెడ్డి.గురువారం ఆయన పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో చెర్వుగట్టు మా.ఇ ధర్మకర్త గడ్డం పశుపతి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ ఐకాన్ తండా సైదులు ఉన్నారు.



# తెగుళ్ల సమగ్ర సస్యరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కాపుగల్లులో గురువారం మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని, వ్యవసాయ విస్తరణాధికారి మహేష్ రైతుల పొలాలను పరిశీలించారు. ఈ సందర ్భంగా వ్యవసాయాధికారిణి పాలెం రజిని మాట్లాడుతూ రైతులు తెగులు ఉధృతి గమనించి సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సి ందిగా సూచించారు. ముఖ్యంగా ఆకు చుట్టూ పురుగు ఉధృతి, మొగి పురుగు, కొన్ని చోట్ల జింకు లోపాన్ని గమనించినట్లు తెలిపారు. ఆకుచుట్టు పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 50 ఈసీ లేదా క్వైనాల్ ఫాస్ 2 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. మొగి పురుగు నివారణకు కార్టప్ హైడ్రాక్లోరైడ్ ఎకరానికి 8 కిలోలు గుళికలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 04 శాతం గుళికలు ఎకరానికి నాలుగు కేజీలు వాడుకోవాలన్నారు. లేదా ఎసిఫేలేట్ ప్లస్ ఇమిడక్లోప్రిడ్ 300 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. మొగి పురుగు నివారణకు సిఫారసు చేయబడని ఇతర గుళికలు లేదా సేంద్రీయ గుళికలు యూరియాతో కలిపి వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు గమనించాలన్నారు. అధిక యూరియా వాడకం వలన కూడా మొగి పురుగు



ఉధృతి ఇంకా ఎక్కువగా ఉంటుందని రైతులు సిఫారసు చేసిన యూరియా మాత్రమే వాడుకోవాలన్నారు. జింకులోప నివారణకు జింకు సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటిలో కలిపి ఏడు రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.




## మండల ఇంచార్జి ఎంపిడివోగా వివి రామచంద్రరావు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



కోదాడ మండల ఇంచార్జి ఎంపిడివోగా వివి రామచంద్రరావు గురువారం భాద్యత ులు చేపట్టారు. ప్రస్తుతం ఎంపిడివోగా ఉన్న విజయశ్రీ పార ్లమెంట్ ఎన్నికల నిమిత్తం జాజిరెడ్డిగూడెంకు బదిలీ చేశారు. ఆమె స్థానంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వివి రామచంద్రరావుకు ఇంచార్జి ఎంపిడివోగా పూర్తి అదనపు భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసి మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యాలయ సిబ ్బంది సా ్వగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ అ లి వే ల ం మంగమ్మ, తొగర్రాయి సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, అడ్లూరు కాలనీ సర్పంచ్ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బిజినెస్ డైరెక్టరీ 2024 గోడపత్రిక ఆవిష్కరణ

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



ప్రజల అత్యవసర సేవల సమాచారం, వ్యాపార వర్గాల సమాచారాన్ని తప్పులు లేకుండా నిబద్ధతతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ బిజినెస్ డైరెక్టరీ 2024 రూపకల్పనకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమైన సమాచారాన్ని ఈ ప్రాంత స్థితిగతులను, ఈ ప్రాంత పోరాట చరిత్రను ఈ డైరెక్టరీ ద్వారా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. గోడపత్రిక ఆవిష్కరణలో టియుడబ్ల్యుజె(143) అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, కోదాడ నియోజకవర్గ టియుడబ్ల్యుజె అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస రావు, కోదాడ బిజినెస్ డైరెక్టరీ నిర్వాహకులు, టియుడబ్ల్యుజ ె(ఐజెయు) జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాదె రాము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక

*నడిగూడెం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:*

జిల్లా ్లస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో రణబోతు గణేష్‌రెడ్డి, వట్టికోటి వీరేందర్ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించారు. ఇద్దరు విద్యార్థులను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలమర్తి శౌరి, ఉపాధ్యాయులు అభినందించారు. సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడు కనకం అక్షపతి ప్రోత్సాహంతో వారు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మోతిలాల్, ఉమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధీహామిలో నీటి సంరక్షణకు సంబంధించిన పనులను చేపట్టాలి..

-నాణ్యత ప్రమాణాలు కలిగిన పనులు చేపట్టి...రైతుల ఆర్థిక స్థితిగతులను పెంచాలి

-గ్రామాలలో ఉపాధీ కూలీల సంఖ్య పెంచాలి

-ఎంపీడివో జి.బాలకృష్ణ

*పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి01,ప్రభాతవార్త:*

మహాత్మగాంధీ జాతీయ ఉపాధీహామి పథకంలోని రైతులకు అవగాహన కల్పించి వారి భూములలో ఎక్కువగా నీటి సంరక్షణ పనులను గుర్తించి అట్టి పనులు మొదలు పెట్టాలని పీల్డ్అసిసెంట్లుకు,ఉపాధిహామి సిబ్బందికి ఎంపీడివో జి.బాలకృష్ణ సూచించారు,గురువారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ఉపాధీహామి సిబ్బందికి ప్రత్యేకమైన సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2025 ఉపాధీహామి పనుల గుర్తింపులో ఎక్కువగా రైతుల భూములలో నీటి సంరక్షణకు సంబందించిన పనులను గుర్తించి భూగర్భ జలాలను పెంచాలని ఆయన అన్నారు,అట్టి పనుల వలన కలిగే ఉపయోగాలను రైతులకు తెలియజేయాలని అన్నారు,మండలంలోని 31 గ్రామ పంచాయతీలోని తప్పనిసరిగా నీటి సంరక్షణ పనులు పారంపాండ్స్, కందకాలు, ఊటకుంటలు, చెరువులలో పూడికతీత,చెక్ డ్యాంలు వంటి



పనులు చేపట్టాలని అన్నారు,రైతుల పొలాలలో గేట్లు వెంబడి కొబ్బరి చెట్లు,రహదారుల వెంబడి మునగా చెట్లును ఎక్కువగా నాటించి వాటి వలన కలిగే ఉపయోగాలను,లాభాలను గ్రామస్థాయిలో ఉన్న పీల్డ్అసిసెంట్లు రైతులకు,ప్రజలకు అర్ధమయ్యే విధంగా చెప్పాలని అన్నారు,ఇలా చేయడం వలన రైతుల ఆర్థిక స్థితిగతులలో మార్పుతో పాటు, ఆగ్రామాలలో స్థిరాస్తులుగా కనిపించుతాయని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో దేవరకొండ క్లస్టర్ ఎపిడి రవిందర్,ఎపివో శ్రీనివాస్,ఈసీ నాగేంద్రచారి,క్లస్టర్ టిఏ జహీర్, టిఏలు దశరధరెడ్డి,గిరిబాబు,అలివేలు పీల్డ్అసిసెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిని సన్మానించిన సిబ్బంది

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్‌గా పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువరాం సిరిపంగి స్వామిని గ్రామ పంచాయితీ కార్యదర్శి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బాధ్యతలను నెరవేర్చడంలో సహకరించిన అధికారులు మరియు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో శాంత్రి భద్రతల సమస్య తలెత్తకుండా చూడండి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండలంలో ఎక్కడా కూడా అసాంఘీక చర్యలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా చూసి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని బిజెపి జిల్లా సీనియర్ జిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు ఆర్ఎంపి, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, ప్ర.కార్యదర్శి మునుకుంట్ల గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేశ్, బిజెవైఎం మండలాధ్యక్షుడు నడింపల్లి శ్రవణ్, అంతటి రవి, చిన్న, తరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

గత కొద్ది రోజులుగా ఎవ్వరికీ మనశ్శాంతి లేకుండా చేయడమే కాకుండా మత సామర్యంతో కలిసి మెలిసి ఉంటున్న నార్కట్పల్లి పట్టణం లో తెలియని అలజడి రేపుతున్న కూరగాయల అంగడి సమస్యకి శాశ్వత పరిష్కారం చూపాలని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు స్థానిక నాయకులు.దనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## యువత బాధ్యతనెరిగి వ్యవహరించాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



యువత తమ బాధ్యతలనెరిగి వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణలో తమకు సహకరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి అన్నారు.గురువారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయనకు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో చిరుమర్తి ఉపేందర్, గొలుసుల చందు, జిల్లా చిన్నా, పులిజాల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన

**మోతె,1ఫిబ్రవరి,(ప్రభాతవార్త):**

నేటి నుండిచి మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని ఎంపిడివో హరిసింగ్ నాయక్ తెలి పారు. గురువారం ఎంపిడివో కార్యాలయంలో మాట్లాడుతూ సిరకొండ, రావిపహాడ్,అప్పన్నగూడెం గ్రామాలకు హరిసింగ్ ఎంపిడివో, నామవారం , విబులాపురం, మామిల్లగూడెం గ్రామాలకు తహసీల్దార్ ప్రకాష్‌రావు, కుడలి,రావికుంటతండా, నరసింహాపురం గ్రామాలకు గోపాలరావు ఎంఈవో, మోతె ,హుస్సేనాబాద్ గ్రామాలకు అరుణ ఏవో, రాంపురంతండా, కరక్కాయలగూడెం, సర్వారం గ్రామాలకు పిఆర్ఏఈ రంగారావు, తుమ్మగూడెం, గోపతండా, నేరేడువాయి గ్రామాలకు ఏఈ మణికంఠ, బుర్కచర్ల, గోల్ తండా గ్రామాలకు లింగయ్య ఐబిఏఈ, లాలుతండా, బుక్క తండా, బిక్యతండా గ్రామాలకు ఏఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉర్లగొండ, అన్నారిగూడెం ,బోడబండ్లగూడెం గ్రామాలకు డిటి సూరయ్య, రాఘవపురం ఎక్స్ రోడ్ ,రాఘవపురం , తుమ్మలపల్లి,కొత్తగూడెం గ్రామాలకు వెంకటాచారి సూపరిండెంట్‌లను కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ ప్రతికంఠం వెంకట రామనర్స రాజు, మాణిక్యమ్మ జ్ఞాపకార్థం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ జే.నగేష్, మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణ చందర్‌రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాస లక్ష్మారెడ్డి, యాస ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతికంఠం శంతన్‌రాజు, ఎలిమినేటి మురళికృష్ణ. యూత్ సభ్యులు ఉన్నారు.

## నా చిన్న హృదయం కవిత్వ సంపుటి ఆవిష్కరణ

**వలిగొండ (ప్రభాతవార్త):**



మండలంలోని గొల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న సంకరి కృష్ణప్రసాద్ రచించిన నా చిన్న హృదయం కవిత సంపుటిని గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా డీఈఓ సంకరి కృష్ణప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెచ్ఎం సుంకోజు భాస్కర్, ఎంఈఓ శ్రీధర్, బుస రమేష్, ఆనంద ప్రసాద్, మిర్యాల దామోదర్, బిక్షపతి, రమాదేవి, ప్రభాకర్, మంజుల, కస్తూరి, సరళ, ఎన్ఆర్‌వి సుధీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ముదిరాజు సంఘం అధ్యక్షునిగా లింగాల సత్యం ఎన్నిక

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామ ముదిరాజు సంఘం అధ్యక్షునిగా లింగాల సత్యమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొంతేని మల్లేష్, కొన్నే కరుణాకర్, లింగాల బాలయ్య, లింగాల జహంగీర్, కొన్నే శ్రీకాంత్, బర్ల లచ్చయ్య, తోటి సంజీవ, కొంద దేవేందర్, దాసరి వెంటయ్య, రాగుల హనుమంతు, బోయిని పోశయ్య, కనకయ్య, రాగుల శ్రీనివాస్, ఉపేందర్, పాండు, కిష్టయ్య, నరసింహులు పాల్గొన్నారు.

## మాల్యాల చారికి ఆర్థిక సహాయం

**మోత్కూర్ (ప్రభాతవార్త):**



అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ చికిత్స చేయించుకుంటున్న మోత్కూర్ మున్సిపల్ కేంద్రం సాయినగర్ కాలనీకి చెందిన మాల్యాల వీరాచారికి ఆరోగ్య ఖర్చులు నిమిత్తం రూ.1,50,000ల ఎల్ఓసీ చెక్కును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నివాసంలో అందించారు. వారి వెంట కారుపోతుల వెంకన్న, నర్సింహా, సమీరొద్దిన్, నరేందర్ రెడ్డి, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం మండలం గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులు

**చింతలపాలెం ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)**

గ్రామాలలో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మండలంలోని 16 గ్రామపంచాయితీలకు ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అడ్లూరు, చింతలపాలెం గ్రామాలకు తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, కిష్టాపురం, రేబల్లె గ్రామాలకు ఇరిగేషన్ ఏఈఈ నాగారు జున, శోభానాద్రిగూడెం, పీక్లానాయక్ తండా గ్రామాలకు హెల్త్ ఆఫీసర్ సిహెచ్‌వో కృష్ణయ్య, చింత్రియాల, వజినేపల్లి గ్రామాలకు ఇరిగేషన్ ఈఈ సా మి, దొండపాడు, పులిచింతల కాలనీ గ్రామాలకుఎంపిడివో జగదీష్‌కుమార్, గుడిమల్కాపురం, గాంధీనగర్‌తండా గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ మధు, నక్కగూడెం, తమ్మవరం గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ రమేష్, ఎర్రకుంటతండా, కొత్తగూడెం గ్రామాలకు ఎంఈవో సైదానాయక్‌లు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు. సర్పంచ్ ఎన్నికలు జరిగేవరకు ప్రత్యేక అధికారులు,పంచాయితీ కార్యదర్శులదే బాధ్యత.

## పది విద్యార్థుల గోరుముద్దకు ఆర్థికసహాయం

**గంభీరావుపేట, (ప్రభాతవార్త):**



గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం గోరుముద్దను అందచేశారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన వైద్యులు కొండ అంజనేయులుగౌడ్ ఆర్థికసహాయంతో విద్యార్థులకు గోరుముద్ద అందించే కార్యక్రమాన్ని నిర్వ హించారు. తనవంతుగా రూ. 10వేల ఆర్థికసహాయాన్ని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి పదిలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అంజనేయులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలఎల్లయ్య, మాజీ విద్యాకమిటి ఛైర్మన్ రాజు, ఎంపీటీసీ మెర్గు నాగభూషణం, దోమకొండ ఎల్లం, త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ సభ్యులు దేవరాజులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత శాతరాజు యాదగిరికి ఘనంగా సన్మానం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సేవలను గుర్తించి గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతరాజు యాదగిరి సోషల్‌మీడియా ద్వారా పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్‌కుమార్ గెలుపు కొరకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, సీనియర్ నాయకులు శాంసన్, నెల్లి శంకర్, వార్డు సభ్యులు బొద రాజశేఖర్, కిరణ్, ఎద్దు సతీష్, దండు రాములు, గడ్డం సంపత్, నాగరాజు, రవి, సందీప్, మహేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్‌కు ఘనంగా సన్మానం

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముక్కెర సతీష్‌కు గురువారం గంగిపల్లి గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం ముగిసింది. గ్రామ అభివృద్ధిలో గంగిపల్లి గ్రామానికి చెందిన సతీష్ పార్టీలకు అతీతంగా తనవంతుగా సేవలు అందించారని ఘనంగా సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మాశం సాగర్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, చలిగంటి సంతప్, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.



## పాలకవర్గ సభ్యులకు జివిఆర్ ఘనంగా సన్మానం

**మానకొండూర్, (ప్రభాతవార్త :**

మానకొండూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు గురువారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పదవీ కాలంలో సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషిచేశారని తెలిపారు. పదవికాలం ముగిసినప్పటికీ ప్రజలకు తనవంతుగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ మురళి, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకుడు శాతరాజు యాదగిరి, పిట్టల మధు, తదితరులు పాల్గొన్నారు.



### గ్రామాల సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

గ్రామ సర్పంచ్‌ల ఐదేళ్ల పదవీకాలం గురువారం ముగిసింది. మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఐదేళ్లపాటు ఎంతో అభివృద్ధికి కృషిచేశారని వారి సేవలను గుర్తించి గ్రామ సర్పంచ్ పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజి ఫౌండేషన్ ఆశయం

.... ఫౌండేషన్‌వారి ఆధ్వర్యంలో నిత్యవసర సరకుల పంపిణి

చండూరు,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యిరూపాయల విలువ చేసి నిత్యావసర సరకులను పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు గత నెల 1వ తేదీన ప్రారంభించిన నిరుపేదలకు నిత్యావసర సరు కుల పంపిణి కార్యక్రమం గురువారం గాంధీజి విద్యాసంస్థల యందు రెండవ నెల పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ ఉప్పు సురేష్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య , చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్‌లు హాజరై మాట్లాడుతూ కోటి శ్రీనివాసులు చండూరు మున్సిపాలిటీకి ఆదర్శ వంతమైన వ్యక్తి , ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ పేదలకు సేవ చేయాలని అన్నారు. ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని, గాంధీజి ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తి భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ కార్యదర్శి గంజి శ్రీనివాసులు, రాపోలు ప్రభాకర్, పులిపాటి గోపయ్య, పున్న ధర్మేంద్ర,ఏల సుధాకర్, బ్రహ్మం, కారింగు రామ్మూర్తి, ఐతరాజు మల్లేష్, చిట్టిపోలు వెంకటేష్, సరికొండ వెంకన్న, రావిరాల ఓంకారం, రాపోలు వెంకటేశం, చెరుపల్లి సాయి, రావిరాల రాజు,సంగెపు శ్రీను, రుద్ర యాదగిరి, సంకోజు మహేష్, ఆనందపు వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన

....సర్పంచ్ జంగిలి లక్ష్మి ప్రసన్నరవి

మర్రిగూడ,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

తన గెలుపుకు సహకరించి ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో మేటి చందా పురం, ఇందుర్తి గ్రామ ప్రజలు తనకు చేదోడువాదోడుగా ఉంటూ గ్రామా భివృద్ధికి సహకరించారని, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామ .సర్పంచ్ జంగిలి లక్ష్మి ప్రసన్నరవి అన్నారు. సర్పంచ్‌గా ఐదేళ్ల తమ పదవీ కాలం ముగిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఐదేళ్ల సేవ చేసే అదృష్టాన్ని కల్పించిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఐదేళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, 60లక్షలతో సిసి రోడ్లు, 20లక్షలతో గ్రామ పంచాయతీ బిల్డింగ్, అదేవిదంగా 15లక్షల వ్యయంతో స్మశాన వాటిక, డంపింగ్ యార్డు, అంతేకాకుండా క్రీడా ప్రాంగణం, హరితా హారం తదితర ప్రభుత్వంచే వచ్చిన ప్రతి పనిని కర్తవ్యంగా గ్రామాభివృద్ధి చేశా నని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# బిఆర్ఎస్ నాయకునిపై కలెక్టర్‌కు ఫిర్యాదు





ఆత్మకూర్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

భాగ పంపిణిలో ఉన్న భూమిని బిఆర్ఎస్ నాయకుడు దౌర్జన్యంగా రౌడీలతో బెదిరిస్తూ పట్టా భూమితోపాటు రైతులు నడిచే డొంక దారి 6 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సంఘటన నూతనకల్ మండలం మేడిగూడ రెవెన్యూ ఏపూరు శివారులో ఆలస్యంగా వెలుగు చూసింది.భాగ పంపిణిలో వివాదాలు ఏర్పడి కోర్టు కేసులో కొనసాగుతున్నప్పటికీ సూర్యాపేట పట్టణానికి చెందిన సవరాల సత్యనారాయణ స్థలబాగ పంపిణిలో కొందరివద్ద కొనుగోలు చేసినట్లు కాగితాలు సృష్టించి కొందరూ రౌడీ మూకతో భూమివద్ద హల్చల్ చేస్తూ బాటవెంట రైతులను, గ్రామస్తులను బెదిరింపులకు గురి చేస్తూ భూమి ఆక్రమించారని భాగం చల్ల వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.భాగ పంపిణిలో తనకు వచ్చిన మూడెకరాలను,ప్రభుత్వ భూమి 6 ఎకరాలను దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని, అధికారంలో ఉన్న సమయంలో అధికారులను అడ్డం పెట్టుకుని భూమి చుట్టూ కంచె వేసినట్లు తెలిపారు. ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అంతగా పట్టించుకోలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడుగా ఉండి భూములను ఆక్రమించుకుంటున్న సవరాల సత్యనారాయణపై చర్యలు తీసుకొని, న్యాయంగా మాకు రావాల్సిన భూమిని ఇప్పించాలని,ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ గురువారం మళ్లీ భూమి వద్దకు వచ్చి ప్రజలు చూస్తుండగా, స్థానికుల సహకారంతో అడ్డుకున్నట్లు తెలిపారు.వెంటనే జిల్లా అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వత్రికాముఖంగా కోరారు. భూ ఆక్రమణపై బిఆర్ఎస్ పట్టణాధ్యక్షులు సవరాల సత్యనారాయణను వివరణ కోరగా, మేము స్థానికుల వద్ద 19ఎకరాలు కొనుగోలు చేశామని ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని వివరణ ఇచ్చారు.

# మర్రిగూడ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ నిలిపివేత

మర్రిగూడ,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మర్రిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మర్రిగూడ ట్రాన్స్‌కో ఏఈ రాజేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ కొరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు , సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు, వినియోగదారులు సహకరించాలని కోరారు.






# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ స్థాయిలోని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కోసం ఈ నెల 6వ తేదీలోగా ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2020, నవంబర్ 1వ తేదీ వరకు పట్టభద్రులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అర్హులన్నారు. ఆన్‌లైన్ చేసిన ధరఖాస్తు ఫారంతో పాటు డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు ఒక పాస్‌ఫోటో, మొబైల్ నెంబర్‌తో మండల తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులను అందజేయాలన్నారు.

# సర్పంచ్ , వార్డు మెంబర్లకు ఘన సన్మానం

మర్రిగూడ,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:



.2019,ఫిబ్రవరి 2 నుండి నేటివరకు సర్పంచ్, వార్డు మెంబర్లు 5 సంవత్సరాల పదవీ కాలం పూర్తి అయిన సందర్భంగా గురువారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించి వారిని ఘనంగా సన్మాంచారు. మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డికి, వార్డు మెంబర్లకు పంచాయతీ కార్యదర్శి లింగస్వామి మెమొంటోలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పారిశుధ్య కార్మికులు , గ్రామ పెద్దలు జగాల్‌రెడ్డి,గోపాలరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా శంకర్,పాపయ్య, శ్రీశైలం, గొడ్డటి నర్సింహ, చిలువేరు శంకర్ ,లింగయ్య, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నాంపల్లి,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:

నాంపల్లి మండల కేంద్రంలో గురువారం ఏఐఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండను స్థానిక ఎస్ఐ లచ్చిరెడ్డితో కలిసి సంఘం నాయకులు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక అవగాహన పెంచుకోవాలని, సమాజంలోజరుగుతున్న చెడు వ్యసనా లైటువంటి మద్యం, గుట్కా, గంజాయి వంటి వాటి నిషేధం కొరకు యువత పాటుపడాలని అన్నారు. సమాజం సక్రమంగా ముందుకు సాగడానికై యువత కృషి చేయాలని ,బాధ్యతతో మెలగాలని ఆయన పిలుపు నిచ్చారు. గ్రామాలలో బెల్టు షాపేలు నడుపుతున్నా, గంజాయి, గుట్కాలు ఎక్కడైనా కనిపించిన వెంటనే పోలీస్‌శాఖకు ప్రజలు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు సందీప్, అనిల్, నరసింహ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్**

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జెండా దిమ్మెను గురువారం ఆసంఘం నాయకుడు మేడి శంకరయ్య ప్రారంభించి, సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమానికి నగేష్ ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు పరచటంలో పాలక పక్షాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఏళ్ళ తరబడి వెట్టిచాకిరీ చేస్తూ దుర్భర



జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహ్మా, మెట్టు పరమేష్, సర్పంచ్ బాబు, మాజీ సర్పంచ్ మైల యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు దుర్గయ్య, యాదయ్య, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.




## గద్దర్ అవార్డు పట్ల హర్షం

**చిట్యాల, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతిని ప్రతి సంవత్సరం ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడంతో పాటు సినీ కళాకారులకు ప్రతి ఏటా ఇచ్చే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన పట్టభద్రులందరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి**

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ యువజన విభాగం చిట్యాల మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 నవంబర్ 1వ తేది నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్ళు నిండిన వారందరూ ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని



విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల శాసన మండలి ఓటరు జాబితాను కొత్తగా రూపొందించ నున్నారని గతంలో ఓటరుగా ఉన్నవారు కూడా మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు గడువు ఈనెల 6వ తేదిన ముగుస్తున్నందున మండలంలోని ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని, నిరుద్యోగుల సమస్యలను చట్టసభల్లో వినిపించే నిజాయితీ గల అభ్యర్థిని ఎన్నుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## సమ్మెను విజయవంతం చేయాలి

**చిట్యాల, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఈనెల 16న జరిపే దేశ వ్యాప్త గ్రామీణ సమ్మె కార్యక్రమాన్ని జయంద్రం చేయాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు. గురువారం నాడు స్థానిక రైస్‌మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతుకు మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సభ్యులు సమ్మె నోటీసు అందజేశారు. ఈకార్యక్రమంలో రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూని యన్ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఏళ్ళ మారయ్య, కడగంచి నర్సింహ్మా, సంఘం నాయకులు జడల మల్లేషం, గోధుమగడ్డ వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగయ్య, సత్తయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల శ్రీనివాస్ యాదవ్‌కి ఘనంగా సన్మాన కార్యక్రమం

**కేతేపల్లి, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండలం భీమారం గ్రామ సర్పంచి ఐదు సంవత్సరములు దిగ్విజయంగా పూర్తి చేసుకొని పదవీకాలం ముగియనుండడంతో గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్‌కి పాలకవర్గ మండలీలకు సన్మాన కార్యక్రమం నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తను ఐదు సంవత్సరాల పదవీకాలంలో భీమవరం గ్రామం ఎంతో అభివృద్ధి చేశారని, పలు సిసి రోడ్లు, వాటర్ సమస్య, నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఆఫీస్, రైతు వేదిక, హెల్త్ సెంటర్, స్కూల్‌లో గల సమస్యలను పరిష్కరించారని, గ్రామ ప్రజలతో ఏ పార్టీకి సంబంధించిన వారైనాకలుపుగోలుతనంగా ఉండేవారని కొనియాడారు. గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు బీమవరం గ్రామ అభివృద్ధి పథంలో నడవడానికి సహకరించిన ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రభుత్వ అధికారులకు అన్ని పార్టీల సంబంధించిన



ముఖ్య నాయకులకు, వార్డు మెంబర్స్‌కి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, వార్డు మెంబర్స్, ప్రభుత్వ అధికారులు, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కల్లుగీత కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని కల్లుగీత కార్మిక సంఘం నూతన కార్యవర్గానికి గురువారం ఎన్నికల అధికారి, కో ఆపరేటివ్ డైరక్టర్ కె. దశరథ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆ సంఘం నూతన అధ్యక్షుడిగా నాతి వెంకటరామయ్య, ఉపాధ్యక్షుడిగా అంతగి స్వామిగౌడ్, కార్యదర్శిగా అంతటి అంజయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కొంపెల్లి వెంకటేష్‌గౌడ్, డైరెక్టర్లుగా వీరమల్ల చంద్రయ్యగౌడ్, లగ్గోని యాదయ్యగౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, పబ్బు లింగస్వామి గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఎన్నికల అధికారి నూతన అధ్యక్షుడికి ఎన్నిక ధ్రువపత్రాన్ని అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అద్యక్షులు మాట్లాడుతూ సంఘం అబివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దెల మల్లయ్యగౌడ్, నాతి స్వామిగౌడ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళను సన్మానించిన నాయకులు

**రామన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త**



పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎం.పి.టి.సిలు ఆకవరపు మదు బాబు, కన్నెగంటి వెంకటేశ్వరచారిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు ప్రకటించడం విశ్వ బ్రాహ్మణ జాతికే గర్వకారణమని, రామన్నపేట మండలాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అద్యక్షులు మారోజు అనంతచారి, జిల్లా ఉపాద్యక్షులు చొల్లేటి పాండురంగాచారి, ఆకవరం శ్రీనివాసచారి, కాంజోజు శ్రీనివాసచారి, గంధమోజు ధశరద, శ్రీరామోజు నరసింహాచారి, మారోజు రాఘవచారి పాల్గొన్నారు.

## సి.ఐ వెంకటేశ్వర్లును సన్మానించిన నాయకులు

**రామన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త**



ఇటీవల బదిలీపై రామన్నపేటకు వచ్చిన నూతన సి.ఐ వెంకటేశ్వర్లును గురువారం పట్టణ మాజీ సర్పంచి ఆకవరపు మాదుబాబు, స్వర్ణకార సంఘం జిల్లా ఉపాద్యక్షులు చొల్లేటి పాండురంగాచారి, కాంగ్రేస్ మండల నాయకులు వనం భిక్షపతి, కేశవదాసు సునీల్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ జమదగ్ని మునిరాజు ఎల్లమ్మతల్లి కళ్యాణోత్సవం

**రామన్నపేట, ఫిబ్రవరి1 ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ జమదగ్ని మునిరాజు రేణుకాఎల్లమ్మతల్లి, శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున కేతమ్మల కళ్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లి, శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ, శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి పండుగలను నిర్వాహకులు దేవుని సోనుస్వామి(గొర్ల శ్రీశైలం) అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపించారు. భక్తులు అదిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురువు రామగిరి శ్రీకాంత్‌చారి, ఒగ్గు పూజారులు చింధం వేణు, గొరిగె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




# ఈనెల 16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త): కేంద్ర బిజెపి మతతత్వ ఫాసిస్టు, ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రైతాంగం సాగించిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని రైతు పోరాటానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చకుండా మోసపూరిత విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్‌లు, సంయుక్త కిసాన్ మోర్చా సంయుక్తంగా దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ పిలుపు నిచ్చాయని, ఇందులో కార్మికులు, రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు నాయకులు ఏ.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అసంఘటిత రంగ కార్మికులసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ భారత్ బంద్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారానికి వచ్చిన మోడీ ప్రభుత్వం దశాబ్ద కాలంలో రైతాంగ, కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.దాసు, ఐఎఫ్‌టియు రాష్ట్ర కోశాధికారి గంట నాగయ్య, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, పట్టణ కార్యదర్శి కుంచం వెంకన్న, దాసరి నర్సింహ్మా, బొమ్ముపాల అశోక్, మామిడాల ప్రవీణ్, బివి.చారి, తదితరులు పాల్గొన్నారు.

## వేతన జీవులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నూతనంగా ఒక్క వెసులుబాటు కూడా కల్పించలేదని, వేతన జీవులను పూర్తిగా నిరాశ పరిచిందని పిఆర్‌టియు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడిదల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త పన్నుల విధానంలో 80సి, 80డి, ఇంటి అద్దె , విద్య, గృహ రుణాలపై వడ్డీ తదితర మినహాయింపులు వర్తింపజేయాలని మూడేళ్ళుగా సంఘాలు కోరుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు.బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి పన్నుల భారం తగ్గించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు కోరారు.ప్రత్యక్ష పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడి



నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 01, (ప్రభాతవార్త): కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంకెల గారడి దీంతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. ఈ పదేళ్ళ కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజలకు ఎంత మాత్రం ప్రయోజనం జరగలేదన్నారు. పార్లమెంట్‌లో పదేళ్ళ కాలంలో సాధించిన పురోగతి గురించి చెప్పిందే గాని దాని ద్వారా ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరిగిందో చెప్పలేదన్నారు. క్రమంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెరగడం పండించిన పంటలకు మద్దతు ధర రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని, మార్కెట్ స్థిరీకరణ, వడ్డీలేని వ్యవసాయ ఋణాల ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని దినాలు, కనీస వేతనాలు పెంపునకు కృషి లేదన్నారు. పేదలు వినియోగించే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నియంత్రించడంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించలేదన్నారు. ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఇండ్లు నిర్మించడానికి బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే వడ్డీ మీద వడ్డీ వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్‌తో ఏమి ఒరిగేది లేదని కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌కి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున

## సర్పంచ్‌కు ఘన సన్మానం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల 5 సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు కార్యదర్శి స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లుకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆమె భావోద్వేగాలకు లోనై ఇంతవరకు గ్రామ సమస్యలను పరిష్కరించి మంచి పాలన అందజేయడానికి సహకరించిన అధికారులు మరియు సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎండి.సుబానుద్దీన్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శరైతుల పునరుద్ధరణకు ఎమ్మెల్యేకు వినతి



కట్టంగూర్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) ఆదర్శరైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ గురువారం తెలంగాణ రాష్ట్ర ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు. ఈమేరకు మండలంలోని పలువురు ఆదర్శరైతులు ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. తాము గతంలో ఆదర్శరైతులుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలో రైతులకు, ప్రజలకు నేరవేయడంలో గ్రామస్థాయిలో కీలకంగా వ్యవహరించామని, వ్యవసాయ అధికారి మరియు విస్తరణ అధికారులకు పనిభారం తగ్గించడంలో గ్రామరైతు స్థాయిలో వ్యవసాయ శాఖకు ఒక అనుసంధాన కర్తగా మరియు సహాయకుడిగా వ్యవహరించామన్నారు.తెలంగాణ ఆదర్శ రైతుల వ్యవస్థను గత ప్రభుత్వం అనగా 2007లో అప్పటి ప్రభుత్వం శ్రీ స్వామినాథన్ కమీషన్ ఆదేశానుసారం రైతుల మేలు కొరకు ప్రతి గ్రామ,పట్టణ ప్రాంతాలలో వ్యవసాయ రైతులకు సలహాలు, సూచనలు వారి యొక్క సాధక బాధకాలను తెలుసుకొని, వారికి అన్నివిధాల ముందుకు నడిపించేందుకు ప్రతి 280 మంది రైతులకు ఒక ఆదర్శ రైతును నియమించినట్లు వివరించారు. 2014లో అప్పటి సిఎం కెసిఆర్ ఆదర్శ రైతుల వ్యవస్థను రద్దు చేయడంతో తాము రోడ్డునపడ్డామని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కావున ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బెజవాడ రామకృష్ణ, గండమల్ల అంతయ్య,కుందారపు నర్సిరెడ్డి,పెద్ది వెంకన్న, బండారు యాదయ్య, వరికుప్పల విక్టర్,యర్కల సైదులు,యర్రమాద శ్రీనివాస్‌రెడ్డి,కుంభం విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## మాజి సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెర్వుగట్టు మాజి సర్పంచ్ నేతగాని కృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆయనను కలుసుకుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పరామర్శించినస్థానిక నాయకులు శంకర్, శశిధర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాచకులకు దుప్పట్ల పంపిణీ



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త) ప్రతి ఒక్కరిలో సేవాగుణం అవసరమని ఆసర స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారి వెంట మతిస్థిమితం లేనటువంటి యాచకులకు సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలం నేపథ్యంలో రోడ్ల వెంట ఉంటే యాచకులు చలిలో ఇబ్బందులు పడుతున్నారని వారికి దుప్పట్లు పంపిణీ చేశామని అన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు అంజనపల్లి శివసాయి, లింగస్వామి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# అహంకారంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యవహారిస్తున్నారు

**రాజాపేట, ప్రభాతవార్త :**

ఇటీవల గూడూరులో జరిగిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిని ఉద్దేశ్యపూర్వకంగా అధికార బలంతో వీధి రౌడి లాగా ప్రవర్తిస్తూ వ్యక్తిగతంగా సందీప్‌రెడ్డిని ఉద్దేశ్యపూర్వకంగా అధికార బలంతో వీధి రౌడీ లాగా ప్రవర్తిస్తూ వ్యక్తిగతంగా సందీప్‌రెడ్డిని దుర్భాషలాడడం మంచి పద్ధతి కాదని, మంత్రి కాగానే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని రాజాపేట మండలం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బంధు ఎప్పుడొస్తుందని అన్న వ్యాను చెప్పుతో కొట్టాలని మంత్రి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గమనిస్తున్నారని అన్నారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందిల భాస్కర్‌గౌడ్, సట్టు తిరుమలేష్, పల్లె సంతోష్‌గౌడ్, ఎడ్ల రామచంద్రారెడ్డి, మోత్కుపల్లి నవీన్‌కుమార్, బెడిదే



వీరేశం, ఎర్ర గోకుల జశ్వంత్, కటకం స్వామి, బాల మల్లయ్య, బొంగోని ఉప్పలయ్య, రెడ్డబోయిన రాజు, గుంటి కృష్ణ, కోయ బాలరాజ్, మంత్రాల సుమన్, గణేష్, చిగుళ్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాయిబాబు ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

**నకిరేకల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**



నకిరేకల్ పట్టణంలోని శ్రీషిరిడీ ఐశ్వర్యసాయిబాబా దేవాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన కమిటీ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో నూతన కమిటీతోపాటు 14 వ వార్డు కౌన్సిలర్ గడ్డం స్వామి పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తోటి స్నేహితులు

**రాజాపేట, ప్రభాతవార్త :**



రాజాపేట మండల రఘునాథపురం గ్రామానికి చెందిన కాసోజు శంకరాచారి ఇటీవల మృతిచెందగా గురువారం టోటి 1995 -1996 ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. 80 మంది తోటి స్నేహితులు తలో చెయ్యి వేసి రూ.1,20,000 పోగు చేశారు. మిత్రుడు కాసోజు శంకరాచారి కుటుంబాన్ని రాంపల్లిలో ఇంటికి వెళ్ళి పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. మృతుని పిల్లలకు రూ.60వేల చొప్పున ఇద్దరికి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి చెక్కులను అందజేశారు. తమ ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఒకే కుటుంబం సభ్యులుగా కొనసాగుతున్నామి సుఖ, దుఖాలతో కలిసి పాలుపంచుకుంటామని తెలిపారు. కాసోజు శంకరాచారి ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితుల ఐక్యత, దాతృత్వం పట్ల రఘునాథపురం అన్ని పార్టీల నాయకులు, పెద్దలు, యువకులు, మహిళలు వారిని ప్రత్యేకంగా అభినందించారు. మార్గదర్శకంగా నిలిచారని కితాబునిచ్చారు. చిన్నప్పుడు పాఠశాలలో కలిసి చదువుకుని 27 సంవత్సరాలు కావస్తున్నా తోటి స్నేహితలు ఆపదలో ఉండగా తమ వంతు తోచిన సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**



సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేమలు వీరేశం అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ జమదగ్ని రేణుకా ఎల్లమ్మ తల్లి ప్రథమ వార్షిక మహోత్సవం జిట్టగోని పవన్ (పావని) స్వామి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఆలయంలో స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి భావనతో నడుచు కోవాలని భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని తెలిపారు. నిత్యం భగవంతుడిని స్మరించడంతో ప్రతి ఒక్కరి జీవనం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందన్నారు. అనంతరం పవన్‌స్వామి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంతటి నర్సింహ్మా గౌడ్, బచ్చుపల్లి గంగాధర్, వీరేశం, కృష్ణారెడ్డి, రాజు, సత్య నారాయణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి సేవలో రాజాపేట ఆర్యవైశ్యులు

**రాజాపేట ప్రభాతవార్త :**



రాజాపేట ఆర్యవైశ్యులు గురువారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానాలయంలో మూలవరులను దర్శించుకున్నారు. అర్చకులు అష్టోత్తర పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేసి తీర్థ ప్రాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, యువజన విభాగం అధ్యక్షుడు నుంగునూరు రాజు, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గంగిశెట్టి రాజు, రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్‌కుమార్, బెజగం శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్ తదితరులు ఉన్నారు. అనంతరం అనుబంధ ఆలయమైన శ్రీ పార్వతి వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండల కేంద్రంతో పాటు మండలంలో పలు గ్రామాలు గ్రామపంచాయతీ పాలకవర్గాల వీడ్కోలు సమావేశాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు 5 సంవత్సరాల పదవి కాలాన్ని పూర్తి చేసిన సందర్భంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలక వర్గ సభ్యులను గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలం కేంద్రంలోని జరిగిన కార్య క్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, ఎంపీడీవో ఎం.డీ.నిరంజన్‌వలీ, సర్పంచ్ జెన్నాయికొడె నగేష్, ఉపసర్పంచ్ డీ.నవ్య, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, రచ్చ గోవర్ధన్, కే.హనుమంతు, ఎం.సిద్దులు, తదితరులు ఉన్నారు.

# సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని న్యాగుండ్లపల్లిలో సిసిరోడ్డు పనులకు ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం సాయిబాబా ఆయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంద్ర గౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఏవో క్షేత్రస్థాయి పరిశీలన

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మండలంలోని పాటిమట్ల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారిని కె.అనురాధ వరి పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిని(డీఏఓ) మాట్లాడుతూ.. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించడం జరిగింది. దీనికి గాను రైతుకు వెంటనే తగు నివారణ చర్య తీసుకోవాలని పేర్కొన్నారు. నివారణకు కొరకు రైతు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు/ క్లోరాంత్రత నిలిప్రోల్ 0.3మిల్లీలీటర్లు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్‌కుమార్, బండ సంజీవ రెడ్డి, సుంకరి భూపాల్, మోతె సంజీవ రెడ్డి, మోతె నరేందర్ తదితర రైతులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నిడమనూరు, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**



మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యదుళ్ల నర్సిరెడ్డి, స్థానిక సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్యలు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు చేయడం వలన వాహనదారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జిగపు లక్ష్మి వెంకట్‌రెడ్డి, దేవిరెడ్డి పూలమ్మ, ఎదుళ్ల సోమిరెడ్డి, జంగిలి నర్సయ్య, కాట్నం చిన్న వెంకట్, దయాకర్‌రెడ్డి, మండలి సత్యనారాయణ, మల్లయ్య, సెక్రటరీ సుజాత, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# ఎంపి లేదంటే ఎమ్మెల్సీగా బరిలో నిలుస్తా: తీన్మార్ మల్లన్న

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అదేశిస్తే భువనగిరి పార్లమెంట్ స్థానానికి ఎంపిగా లేదంటే నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తానని కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మల్లన్న మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ దేశ ప్రజలను నమ్ముకుంటే, ప్రధాని మోదీ ఐటి, సిబిఐ, ఈడిలను నమ్ముకొని ఎన్నికలకు సిద్దపడుతున్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థలతో ఇండియా కూటమిలో అలజడి సృష్టించి విపక్షం లేకుండా చేస్తున్నారని అరోపించారు. బీహార్ సిఎం నితీష్ బెదిరించి లొంగ తీసుకోవడం ఎన్డీఏ ప్రభుత్వం, లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డ మాజీ సిఎం కెసిఆర్, మద్యం కేసులో ఉన్న కవితలు ఈడి, సిబిఐలకు కనపడడం లేదా అన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు బిఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకడం లేదని, అందుకే బిజెపిని గెలిపించేందుకు కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ చేస్తున్న న్యాయ్‌యాత్ర ద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి



ఉందనాన్రు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్,సారెడ్డి శంకర్‌రెడ్డి, బసవయ్యగౌడ్, భాణావత్ శంకర్‌నాయక్, గోదాల జానకీరాంరెడ్డి, జలందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుండి పల్లెల్లో ప్రత్యేకాధికారుల పాలన

## -మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీల్లో పాలకమండళ్లకు పాలనకు గురువారంతో తెరబడింది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సుంఖంగా లేకపోవడంతో సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారులను నియమించినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గెజిటెడ్‌స్థాయికి తగ్గకుండా అధికారులకు ప్రత్యేక పాలన పగ్గాలు అప్పగించినట్లు తెలిపారు. ప్రత్యేకాధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. అలగడప, సుబ్బారెడ్డిగూడెం-సంపత్‌కుమార్(డిఈ అర్‌డబ్ల్యుఎస్), అవంతీపురం, బాదలాపురం-మౌనిక(ఎఇఇఅర్‌డబ్ల్యుఎస్), రాయినిపాలెం, ముల్కలకాలువ, జాలుబావితండా-రఘు(నాయబ్‌తహశీల్దార్), రుద్రారం, లక్ష్మిపురం, కొత్తపేట-నాగరాజు(ఎఇఇ కాడా), కొత్తగూడెం, కృష్ణాపురం -వీరారెడ్డి(ఎంపిఓ), చింతపల్లి, సీత్యాతండా, టీక్యాతం డా-మధుసూద న్‌రావు(ఎఇఇనీటిపారుదలశాఖ),వెంజంకు తండా-పి .కరుణా ర్‌రా వు(కార్యాలయ పర్యవేక్షకులు), గూడూరు, హటా ్యతండా, బోట్యానాయక్‌తండా-గుర్రం సరిత(వ్యవసాయాధికారిణి), జప్తివీరప్పగూడెం, బి.అన్నారం, భల్లూనాయక్‌తండా, జటా వత్‌తండా-ఎం.శ్రీనివాసులు(ఎఇఇ), శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా, దీరావత్‌త ండా-వెంకటరమణ(ఎఇఇకాడా), తుంగపాడ్, సామ్యగానితండా, లావు డితం డా-రవి నాయక్(ఉద్యానవనశాఖాధికారి), భగ్యగోపసముద్రంతండా, కుంటతండా, చిల్లాపురం-శ్రీనివాస్‌రెడ్డి(ఎఇఇ), వాటర్‌ట్యాంక్‌తండా, కూర్యా తండా, గోగువారిగూడెం, ఐలాపురం-అర్.రామకృష్ణ(ఎఇఇ), తక్కెళ్లపాడ్, తక్కెళ్ల పాడ్‌తండా, ఉట్లపల్లి-శారద(ఎఇఇ), తడకమళ్ల, జైత్యాతండా, దొండవారిగూడెం-హరిబాబు(తహశీల్దార్), యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లితండా -గార్లపాటి జ్యోతిలక్ష్మి(ఎంపిడిఓ)లు ప్రత్యేకాధికారులుగా వ్యవహరించారు. ఇప్పటి వరకు పంచాయతీల నిధుల వినియోగం, సర్పంచులు, ఉపసర్పంచులకు సంయుక్త సంతకాలతో డిజిటల్ కీ ఉండడంతో వారి పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారికి జాయింట్ చెక్‌పవర్‌తో నిధులను వినియోగించనున్నట్లు అమె తెలిపారు. అందుకు అనుగుణంగానే సంబంధిత పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీల రికార్డులను స్వాధీనం చేసుకున్నారన్నారు.

# అత్యాచారయత్నానికి పాల్పడిన నాయకుడిపై కేసు నమోదు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన ఓ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తనపై అత్యాచారానికి పాల్పడి వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ మహిళ మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం రాత్రి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఫిర్యాదును స్వీకరించకపోవడంతో అందోళనకు దిగడంతో పోలీసులు ఎఫ్‌అర్‌ఐ నమోదు చేశారు. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడకు చెందిన ఓ ప్రధాన పార్టీ యువజన నాయకుడు తనను గత కొన్ని నెలలుగా వేధించడంతో పాటు పలు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అరోపించింది. దీంతో తన కుటుంబ సభ్యులతో వచ్చి న్యాయం చేయాలని అందోళనకు దిగడంతో కేసు నమోదు చేశారన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై చట్టం కఠినంగా శిక్షించాల్సి ఉనప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి సామాన్యులకు అన్యాయం చేయడం సరైంది కాదన్నారు. దీనిపై టూటౌన్ సిఐ నర్సిం హ్మారావును వివరణ అడగగా యువతి ఫిర్యాదు చేసిన మాట నిజమేనని, కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# వార్త కథనానికి స్పందన

## - మిషన్ భగరధ లీకేజీ గుంత పూడ్చివేత

*గరిడేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



కలుషితమైనా కనిపించడం లేదా అనే శీర్షికకు నేడు వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అప్పన ్నపేట గ్రామశివారులోని భగీరథపైపులైన్ నుంచి లీకేజీ వాటర్‌ను పెద్ద గుంత తీసి స్టోరేజ్ చేసి రైతులు మోటార్ సహాయంతో పొలానికి వాడుతున్న విషయం పొలంనుంచి విషపూరితమైన కలుషితమైన నీరు తిరిగి లీకేజీ ద్వారా పైపులోకి వస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్న విషయం విదితమే. దీంతో అధికారులు మొదట జెసిబితో పైప్‌లైన్ లీకేజీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గుంతనుపూడ్చి వేశారు. రెండురోజుల్లో పైప్‌లైన్‌కు ఉన్న లీకేజీని కూడ మరమ్మతు చేయనున్నట్లు సంబందిత అధికారులు పేర్కొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటు నమోదు చేసుకోవాలి: తీన్మార్ మల్లన్న

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పురస్కరించుకొని నియోజకవర్గ పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కావాలని రాష్ట్రకాంగ్రెస్ నాయకులు తీన్మార్ మల్లన్న కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓటు నమోదు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 1.11.2020 వరకు డిగ్రీ తత్స మాన పట్టా పొందిన వారు ఓటర్లుగా ఈనెల 6లోగా నమోదు చేసుకోవాలని, గతంలో ఓటు వేసిన వారు సైతం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్, సారెడ్డి శంకర్‌రెడ్డి, గోదాల జానకీరాంరెడ్డి, శంకర్‌నాయక్, చలపతిరావు తదితరులు అన్నారు. అనంతరం పట్టా భద్రులకు దరఖాస్తు ఫారాలను తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నాయకులకు అందజేశారు.

# వీఅర్‌ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలి

*మిర్యాలగూడ,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



తమ వారసులకు ఉద్యోగ నియామకపత్రాలు జారీ చేయాలని వయోవృద్ధులైన వీఅర్‌ఏలు గురువారం మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. 61 ఏండ్లు దాటిన వీఅర్‌ఏల స్థానంలో వారి వారసులను కొనసాగిస్తామని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ 81,88,91లను జారీ చేసిందని, ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 3797 మంది మస్కూరిల వారసులకు ఉద్యోగాలివ్వాలని కోరారు. అర్హత మేరకు పోస్టింగులివ్వాలని ముద్దం నాగరాజు, విజయలక్ష్మి, నాగేశ్వర్‌రావు, యాకోబు, జగపతిలు కోరారు.

# రేపు మీనా కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం రామచంద్రగూడెంలో గల మీనా గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబుతూల్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో అనుభవం ఉన్న డాక్టర్లు పలు రకాల వ్యాధులను అదునాతన పరికరాలతో వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), అర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లు హాజరుకానున్నట్ల తెలిపారు.

## రాయినిగూడెం గ్రామాభివృద్ధి మా లక్ష్యం

*గరిడేపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

రాయినిగూడెం గ్రామాభివృద్ధి మా లక్ష్య మని రాయినిగూడెం మాజీ సర్పంచ్ దోసపాటి స్వరూప భిక్షం అన్నారు. గురువారం రాయినిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రస్తుత పదవీ కాలం పూర్తయినందున గ్రామసర్పంచ్, వార్డ్ మెంబర్లకు గ్రామపంచాయితీ సిబ్బంది, స్వీపర్ల ఆధ్వర్యంలో వీడ్కోలు సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా తుదిశ్వాస వరకు రాయినిగూడెం గ్రామాభివృద్ధికి పనిచేస్తామని తెలిపారు. ఐదు సంవత్సరాలు సహకరించిన వార్డు మెంబర్లు, గ్రామపంచాయితీ సిబ్బందికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధీర్, వార్డు మెంబర్లు, కోఆప్షన్ మెంబర్లు, ఎంపిటిసి సందీప్,



గుండు వీరప్రసాద్, సైదమ్మ, వీరబాబు, పరమేష్, మంగమ్మ, వీరయ్య, నాగమణి,హైమావతి, శివభిక్షం, సుజాత, గురవయ్య, సుమతిపాల్గొన్నారు.




## రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*



దేశంలో రైతు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు లోక్‌సభ ఎన్నికలలోను బి జెపి ప్రభుత్వం స్వామి నాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కోర్టులో కేసు వేయించిస్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయడంలేదన్నారు. రైతుల అభ్యున్నతికి తోడ్పడమంటే స్వామినాథన్ కమీషన్ చెప్పిన పంటకు రైతులు పెట్టిన పెట్టుబడి 50శాతం కలిపి మద్దతు ధరలను ప్రకటించినపుడే సాధ్యమన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయని, బడ్జెట్ సమావేశాలలో కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజల ఆదాయం 50శాతం పెరిగిందని ఆర్థిక మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఒక్కపూట తిండి దొరకని వారు దారిద్ర్యరేఖకు దిగువగా 80కోట్ల మంది ఉన్నారని అనేక సర్వేలు చెపుతుంటే బిజెపి ప్రభుత్వానికి వాస్తవాలు కనిపించడం లేదా అన్నారు. రాబోయే ఎన్నికలలో రైతు, కార్మిక వర్గాలు బిజెపికి వ్యతిరేకంగా ఓటువేసి లౌకికవాద శక్తులను గెలిపించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెన్‌పహాడ్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు చలికంటి పుల్లయ్య తండ్రి నలికంటి రామయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు దొంగర గోపి గురువారం కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 22న అయోధ్యలోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని శివాలయంలో తన తాత గోపయ్య,తండ్రి రమణయ్య జ్ఞాపకార్థం గ్రామంలో ఎవరి ఇంట్లో ఆడపిల్ల వివాహం జరిగినా, ఎవరి ఇంట్లో విషాదం నెలకొన్నా ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నానని తెలిపారు. అందులోభాగంగానే మృతుడు రామయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన నాయకుడు యేసురాజు దుర్గయ్య చేతులమీదుగా అదే సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించినవారిలో నాయకులు నల్లపు మీనారావు, రణపంగ సైదులు, తదితరులు ఉన్నారు.

## దశదిన కర్మకు హాజరైన ప్రజా ప్రతినిధులు

*నూతనకల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సోమ్లా తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాటోతు అప్పానాయక్ తల్లి , చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పద్మల దశదిన కర్మ కార్యక్రమానికి గురువారం ప్రభుత్వ విప్ ,డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు రామచంద్రనాయక్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు పన్నాల రమా మల్లారెడ్డి, సజ్జన్ నాయక్,,నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, కట్ట మల్లారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, కొరివి గంగయ్య, రవీందర్ నాయక్, గుగులోతు కృష్ణ, బంటు బద్రి నెహ్రూనాయక్, దేవరకొండ సాయి, తదితరులు ఉన్నారు.

## పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*నూతనకల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది.పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గుడితండా గ్రామానికి చెందిన పాతులోతు శ్రీను(45) గత రెండు సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతూ బుధవారం రానరతి చిల్పకుంట్ల గ్రామ శివారులోని తాను కౌలు చేసే వ్యవసాయ భూమివద్ద పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక ఎస్ఐ సిహెచ్ నరేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ,ఒక కుమారుడు ఉన్నారు. పాతులోతు మైలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్ననట్లు ఎస్ఐ తెలిపారు.

## సర్పంచులకు సన్మానం

*నూతనకల్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఎర్రపహాడ్,పెదనెమిల గ్రామాలకు చెందిన సర్పంచులను వార్డు సభ్యులను గురువారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ ప్రజలు, పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు గుర్రం సత్యనారాయణ, మరాటి రామాస్వామిలు మాట్లాడుతూ ప్రజా సేవ చేసే భాగ్యం మాకు ఈ 5 సంవత్సరాలు కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పదవీకాలం ముగియడంతో మాకు ఈ ఘన సన్మానం ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ఇరుగు లక్ష్మమ్మ వీరస్వామి, ఐతరాజు మధు, వార్డు సభ్యులు నారగాని యాకస్వామి, శీలం నారాయణ, సోమయ్య, మణెమ్మ, సుధాకర్, సురకంటి లావణ్య,సోమిరెడ్డి మల్లారెడ్డి,స్వప్న, ఝాన్సీ , పురం శ్రావణ్, గుర్రం వెంకన్న, కోట రామతార,చిప్పలపల్లి రాంబాబు, అనిల్,జనార్ధన్, శంకర్,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయునికి పితృవియోగం

*పెన్‌పహాడ్,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన పెన్‌పహాడ్ మండల సీనియర్ పాత్రికేయులు (వార్త పత్రిక విలేఖరి) చలిగంటి పుల్లయ్య తండ్రి చలిగంటి రామయ్య అనారోగ్యంతో బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు.మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఒగ్గు సోమన్న, గౌరవాధ్యక్షులు ధనియాకుల వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి గురువారం ఉదయం రామయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష,గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరం అన్నారు. నివాళులర్పించినవారిలో మండల నకిరేకల్ ఏపిఎం రణపంగ రమణయ్య, పాత్రికేయులుచట్టు వెంకటేశ్వర్లు, నలగంతుల సైదులు, తుమ్ముకొమ్ము సంజయ్, మచ్చ మహేష్, మీసాల నాగయనయ, నస్నేపంగ నవీన్, బొల్లికొండ వీరాస్వామి, జయరామకృష్ణ, సయ్యద్

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి




*మఠంపల్లి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త*

విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని ఉన్నతస్థానానికి ఎదగాలని మండల విద్యాధికారి పానుగోతు శత్రునాయక్ అన్నారు. గురువారం మండలంలో ని వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈపరీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ, ఫలితాల ప్రకటన అనంతరం టాలెంట్ టెస్ట్ కన్వీనర్ పిల్లుట్ల వీరస్వామి మాట్లాడుతూ మండలస్థాయిలో ఎంపికైన డి.నరహరి, ఎ.కార్తీక్, జడ్‌పిహెచ్ఎస్ అల్లీపురం టి.యామిని, మోడల్ స్కూల్ మఠంపల్లి ఎస్‌కె.జహీర్, జడ్‌పిహెచ్ఎస్ రఘునాథపాలెం విద్యార్థులకు సూర్యాపేటలో ఫిబ్రవరి 3న జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బి.సతీస్, సైదయగౌడ్, మల్లేష్, రమేష్, రాజు సూర్యనారాయణ, నరేష్

## సర్పంచ్‌కు ఘన సన్మానం

*త్రిపురారం,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

సర్పంచుల పదవీకాలం గురువారం ముగియడంతో మండలంలోని కంపసాగర్ సర్పంచ్ దాసరి అడవయ్యను వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అడవయ్య మాట్లాడుతూ తన పదవీకాలంలో గ్రామాన్ని శక్తించన మేరకు ఎంతో అభివృద్ధి చేశానని, అందుకు సహకరించిన పాలక మండలి,గ్రామ ప్రజలు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధిలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆవుల మమత, గ్రామస్తులు సైదులు, జానయ్య.సిబ్బంది పెంటయ్య,వెంకన్న, బుజ్జయ్య,తదితరులు ఉన్నారు.



# ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అందించడమే మా లక్ష్యం

**ఆలేరు ప్రభాతవార్త:**

సంఘమిత్ర సేవా సమితి ద్వారా ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అందించడమే మా లక్ష్యమని సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపకులు బోట్ల సంపత్ పేర్కొన్నారు. గురువారం ఆలేరు పురపాలక సంఘంలో 10వ వార్డు ఎస్సి కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, పిల్లలకు కూర్చోడానికి స్కూల్ బెంచులు అందజేశారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు పునాది అయినటువంటి ప్రాథమిక పాఠశాలలో సదుపాయాలు, నాణ్యత కలిగిన చదువు అందించగలిగితే పిల్లలకు సరైన భవిష్యత్తు ఇవ్వగలుగుతాం అని అన్నారు. పలు వార్డులలో త్వరలో ఉచిత బస్తీ ట్యూషన్లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ కోటగిరి అమర్నాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



పి.సరోజ, ఉపాధ్యాయులు జి.మాధవరెడ్డి, సంస్థ జిల్లా అధ్యక్షులు కంతుల శంకర్, చుక్క చంద్రయ్య, స్థానిక నాయకులు బడుగు జహంగీర్, పస్తం ఆంజనేయులు, ఎగ్గిడి శీను, సుక్కరాజు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేయడం గొప్పవరం

**ఆలేరు ప్రభాతవార్త:**

సొంత గ్రామానికి సేవ చేయడం గొప్ప వరంగా భావిస్తున్నానని మదనపల్లి గ్రామ సర్పంచ్ కోటగిరి పాండరీ, ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ అన్నారు. గురువారం ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ఐదేళ్ల పూర్తి కావడంతో పాలకవర్గ సభ్యులకు మాజీ పాల సంఘం చైర్మన్ నారి వీరస్వామి, కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తూతమసొంత గ్రామానికి ఐదేళ్ల సేవలు అందించి గ్రామన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశామన్నారు. తాజా మాజీ ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామంలో అనేక మౌలిక వసతులు కల్పించి గ్రామంలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు చేదోడు వాదోడుగా నిలిచి, ఎవరికి సమస్య వచ్చిన పరిష్కరించే దిశగా తమ కాల పరిధిలో పనిచేశామన్నారు. ప్రజల సంక్షేమం కోసమే పని చేయడం జరిగిందని, పదవికాలంలో ఎవరికి



ఎలాంటి ఇబ్బంది కలిగిన పెద్ద మనసుతో అర్థం చేసుకొని సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నోముల భాస్కర్, బండి కళ్ళమ్మా, కడ కంచి పద్మ, సుంచ సంతోష, ఉట్కూరి బాలరాజు, పంగ కిషన్, కడకంచి లక్ష్మి, బైరి రఘునందన్, సుంచ మహేందర్, కడకంచి రాము తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేయడం అభినందనీయం

### -ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్

**గుండాల ప్రభాతవార్త:**

కరోనా కష్టకాలంలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు సర్పంచులు అంకిత భావంతో పనిచేశారని, వారి సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ కొనియాడారు. గురువారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిధిగా ఆపల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల ఆధార అభిమానాలు చూరగొన్న వారికి సమాజంలో ఎప్పటికి మంచి గుర్తింపు ఉంటుందని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ జలజ కుమారి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పండరి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ధారసైదులు, ఎంపీటీసీల ఫోరం



కన్వీనర్ బొంగు శ్రీశైలంతో పాటు సర్పంచులు గోపాలదాస్ బిక్షమ్మ, పిట్టల హేమలత పూర్ణచందర్, రావుల మల్లేశం, జక్కుల బిక్షమయ్య, పందుల రేఖ, దుంపల శ్రీనివాస్, మలపెద్ది మాధవి, సంఘీ బాలకృష్ణ, తుమ్మ డెన్నిస్ రెడ్డి, ఎంపీటీసీలు కోర్న నరేష్, కుంచాల సుశీల, పొన్నగాని మహేష్, బండారి సంధ్యారాణి, బబ్బూరి గాయత్రి, యాస బాషిరెడ్డి, పాల అబ్బులు, తోటకూర రాధిక తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు వీరే

**గుండాల ప్రభాతవార్త:**

నేటి సాయంత్రంతో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమించడం జరిగిందని ఎండిఓ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని బండ కొత్తపల్లి వస్తాకొండూరు గ్రామాల ప్రత్యేక అధికారిగా పశువైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష పెద్ద పడిశాల, తుర్కలశాపురం గ్రామాల ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ ఏఈ పరమేశ్వర్, వంగాల, అంబాల గ్రామాల ప్రత్యేక అధికారిగా వ్యవసాయ అధికారి ఎస్.లావణ్య పాచిల్ల, నూనెగూడెం గ్రామాల ప్రత్యేక అధికారిగా, తహసిల్దార్ జాల కుమారి మరిపడిగ, గంగాపురం, గుండాల గ్రామాలకు ప్రత్యేక అధికారిగా మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మాసానిపల్లి, రామారం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, అనంతారం, బూర్జు బావి గ్రామాలకు ప్రత్యేక అధికారిగా పంచాయతీరాజ్



ఏఈ దామోదర్, సీతారాంపురం, వెల్మజాల గ్రామాలకు ప్రత్యేక అధికారిగా మండల పంచాయతీ అధికారి పెళ్ళ జనార్ధన్ రెడ్డిలను నియమించినట్లు ఎంపీడీఓ తెలిపారు. గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా నియామకమైన అధికారులందరూ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగే వరకు ప్రజలకు ప్రత్యేక అధికారుల సారధ్యంలో సేవలు అందించడం జరుగుతుందన్నారు.

## ప్రత్యేక అధికారులు వీరే

**రాజాపేట, ప్రభాతవార్త :**

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పాలన కొనసాగించేందుకు ప్రత్యేక అధికారుల జాబితాను గురువారం జిల్లా అధికారులు ప్రకటించారు. రాజాపేట, నరసాపూర్, మల్లగూడెం ఎంపీవో దినకర్ బోంధుగుల, పారుపల్లి తహసిల్దార్ ఎం.దామోదర్, బేగంపేట, రేణిగుంట వ్యవసాయ అధికారి కే.మాధవి, లక్ష్మక్కపల్లి, సోమారం వెటర్నరీ అధికారి కే.భాస్కర్, దూరి వెంకటాపూర్, నమిల ఆర్ అండ్ బీ ఏఈ ఎం.భరత్, కొండేటి చెరువు, పుట్టగూడెం, పాముకుంట వెటర్నరీ అధికారి ఎం.చంద్రారెడ్డి, బూరుగుపల్లి, కుర్రారం ఇరిగేషన్ ఏఈ పీ.సాయి చైతన్య, జాల, న్యూజాల సింగారం డిప్యూటీ తహసిల్దార్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, కాల్వపల్లి రఘునాథపురం పంచాయతీరాజ్ ఏఐ పూర్ణచంద్రరావు, బసంతాపురం, చల్లూరు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణ సర్పంచ్‌ల స్థానంలో పాలన కొనసాగించున్నారు.




## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన

**మోతె,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ 57 చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ రానున్నరోజుల్లో పెళ్లి చేసుకున్న ఆడబిడ్డకు లక్ష రూపాయలతోపాటు తులం బంగారం కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాష్‌రావు,ఎంపిడివో హరిసింగ్ నాయక్, ఎంపిపి ఆశా, జడ్పీటిసి పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సిఐకు సన్మానం

**ఆలేరు ప్రభ్లాతవార్త:**



యాదాద్రి రూరల్ నూతన సిఐగా వేణుగోపాల్ ఇటీవల బాధ్యతలు స్వీకరించడంతో ఆలేరుకు వచ్చిన సందర్భంగా ఆలేరు యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్ఐ వెంకట శీను, శారాజిపేట సర్పంచ్ బండ పర్వతాలు, ఆలేరు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంద్రాజు శివశంకర్, మేకల నరేష్ గౌడ్, కొలనుపాక యూత్ అధ్యక్షుడు బండపల్లి మహేష్, యువజన నాయకుడు సుంకరి విక్రమ్, టౌన్ యూత్ నాయకుడు జల్లి నాగరాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆలేరు ఉదయ్, యు.శ్రీకాంత్ యాదవ్ కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించిన ప్లానింగ్ కోఆర్డినేటర్

**గుండాల ప్రభాతవార్త:**



ప్రతి పాఠశాలలో అడ్మిషన్‌లను సక్రమంగా నిర్వహిస్తూ సకాలంలో ఉన్నతాధికారులకు రిపోర్టులు అందించాలని జిల్లా డీఈఓ ఆఫీసు ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యం అన్నారు. రికార్డుల పరిశీలనలో భాగంగా గుండాల ఎంఆర్‌సిని సందర్శించిన కోఆర్డినేటర్ డ్రా బాక్సులోని విద్యార్థులను చైల్డ్ ట్రాక్ చేసి క్లియర్ చేయాలని సూచించారు. కొత్తగా వచ్చిన ఆరు కంప్యూటర్లను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈ కోఆర్డినేటర్ పి.లింగారెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది, ఎంఐఎస్‌డి నరేష్, సిఆర్‌పిడి లింగయ్య, సీతారాంపురం హెచ్‌ఎం లింగస్వామి, మెసెంజర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# పట్టపగలు గృహంలో చోరీ... రూ.30వేల వస్తువులు, నగదు అపహరణ

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

గృహాలలో పనిచేస్తూ కూలీనాలికి వెళుతూ జీవనం సాగిస్తున్న నేరేడుచర్లలోని ఆటోనగర్‌కు చెందిన షేక్ సైదాబి గృహంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. బాధితురాలు షేక్ సైదాబి వివరాల ప్రకారం తాను ఆయా గృహాలలో పనిచేయడానికి వెళ్లానని కూతురు స్థానిక దుకాణంలో గుమస్తాగా పనిచేసు్తండగా ఇంటికి తాళంవేసి వెళ్లగా మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటితాళం పగులగొట్టి లోపలకు ప్రవేశించి బీరువాలోఉన్న రూ.8 వేల నగదు, 3 గ్రాముల బంగారపు చెవిదిద్దులు, 7తులాల వెండి పట్టీలను మొత్తం రూ.30 వేల విలువగల వస్తువులు అపహరించినట్లు తెలిపింది. మధ్యాహ్నం 3గం.లకు గృహానికి రాగా ఇంటి తాళం పగులగొట్టిన విషయాన్ని గమనించినట్లు తెలిపింది. ఈరోజు 1వ తేది కావడంతో తాను పనిచేసే గృహస్థులనెల జీతం ఇచ్చారని అంతేగాక వచ్చిన పెన్షన్ నెలంతా తల్లి కూతుర్లు కష్టపడి బీరువాలో దాచుకున్న డబ్బులు



దొంగిలించినట్లు విచారంతో తెలిపింది. నేరేడుచర్ల పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్

**- సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధనుంజయనాయుడు**



నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

నేడు పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర మ్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్నికల బడ్జెట్‌గా ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణవ్య.కా.సం. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు విమర్శించారు. గురువారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తయారు చేసిన ఎని న్నకల బడ్జెట్‌గా ఉందని, నిర్మలాసీతారామన్ ప్రసంగం ఆద్యంతం స్వీయ పొగడ్తలకే పరిమితం అయ్యారని, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో మొండి చేయి చూపారని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా వెనుకబడ్డ 150 జిల్లాలకు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం రూ.50,000 కోట్లు సహాయం కింద అందించే సాంప్రదాయం గతంలో ఉండేదని, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 9 జిల్లాలకు ప్రతి సంవత్సరం రూ.50 వేల కోట్లు వస్తుండేవని కానీ గత ఏడు సంవత్సరాలుగా కేంద్రం నుంచి తెలంగాణకు ఒక రూపాయికూడా సహాయం అందించడంలేదని, ఇద తెలంగాణపట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణిగా కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు.

# ప్రజా ఉద్యమాల్లో సిపిఐఎం పార్టీ నిరంతర పోరాటం

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శేఖర్‌రావు**

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

ప్రజా ఉద్యమాలలో సిపిఎం పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో సిపిఐఎం కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటకాలంలో హుజూర్‌నగర్ ప్రాంతంలోని చిల్లేపల్లి, చింతకుంట్ల గ్రామానికి ఒక చరిత్ర ఉందని. ఈ ప్రాంతంలో పేద ప్రజలపక్షాన, రైతాంగం పక్షాన, వ్యవసాయ కూలీలపక్షాన సిపిఎంపార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ ప్రాంతంలో ప్రజాసంఘాల ఉద ్యమంలో చురుకైన పాత్ర పోషించిన నాయకులు ఉన్నారని సిపిఎంపార్టీ అభివృద్ధికి ఎందరో నాయకులు కృషి చేశారని వారి చొరవతో, తా ్యగంతో పార్టీ కార్యాలయాన్ని స్థాపించారని ఆ కార్యాలయం నేడు శిధిలావస్థకు చేరుకున్న సందర్భంగాదానిని కూలగొట్టి నూతన పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. దానిలో భాగంగా ఈరోజు శంకుస్థాపన చేసి అతి త్వరలో పూర్తి చేసి ప్రారంభోత్స వం చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ శంకుస్థాపన కార్య క్రమంలో సిపిఎం జిల్లా



కమిటి సభ్యులు, నేరేడుచర్ల పట్టణ కార్యదర్శి కొదగుండ నగేష్, సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సిపిఎం నాయకులు కుంకు తిరపతయ్య, గ్రామశాఖ కార్యదర్శి కొండ వెంకటయ్య, నాయకులు గుడుగుంట్ల సాలయ్య, మేస్త్రీ వెంకటయ్య పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామస్తుల రుణం తీర్చుకున్నా

**- రూ.2 కోట్లతో బెట్టెతండా సమగ్ర అభివృద్ధి**

పాలకవీడు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

పాలకవీడు మండలం బెట్టెతండా గిరిజన గ్రామాన్ని మంత్రి ఉత్తమ్ సహకారంతో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులుచేసి గ్రామ ప్రజల రుణం తీర్చుకున్నానని ఆ గ్రామ సర్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్ అన్నారు. గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా సర్పంచ్ మాలోతు మో తీలాల్‌తోపాటు వార్డు సభ్యులను గ్రామప్రజలు సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం జిల్లా మంత్రిగా ఉన్న కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలో అందించి న తోడ్పాటుతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. గ్రామంలో 98శాతం సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మించానన్నారు. బెటె ్టతండా లిఫ్ట్ నిర్మాణం కొరకు రూ.38 కోట్ల మంజూరికి కృషి చేశానన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేర్చానన్నారు. మం త్రి ఉత ్తమ్ సహకారంతో మంజూరైన నిధులతో గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి అభివృద్ధి పనికి సహకరించిన వార్డు సభ్యులు, గ్రామస్థుల సహకారం మరువలేదన్నారు. ఈ



కార్య క్రమంలో ఎంపిటిసి బి.రామారావు, ఉపసర్పంచ్ లావుడ్య శారద, గ్రామ కార్యదర్శి లక్ష్మిపార్వతి, వార్డుసభ్యులు బద్దు, సుధీర్, రవి, శారద, లక్ష్మి, అరుణ, బాలాజీ, బుజ్జి, కిషన్, కృష్ణ, భారతి, సైదా, భరత్, శ్రీను, మంగ్య, హరి, బంగి, రమేష్, సైదులు, సందీప్, శివాజీ, హరి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భారతీయ తపాలా బీమా దినోత్సవం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీస్‌లో భారతీయ తపాలా బీమా దినోత్స వంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ పోస్ట్‌మాస్టర్ వీరారెడ్డిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ ్సక్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ తపాలా బీమా దినోత్స వం సందర్భంగా పోస్టాఫీస్‌లలో బీమా సౌకర్యాన్ని పేద ప్రజలకు అందిస్తున్నందుకు తపాలా ఉద్యోగులను అభినందించారు. పోస్టాఫీస్‌లో సామాన ్య ప్రజానీకానికిపోస్టల్ లైఫ్ ఇన్సూ రెన్స్ సేవలందిస్తున్నందుకు గొప్ప గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎం.జె.ఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రిసూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి, చిత్రం విశ్వనాథ్, కొణతం ఆదిరెడ్డి, వల్లంశెట్ల రమేష్‌బాబు, సురేష్, ఎం.సైదులు, ఆర్.శౌరి, కృష్ణప్రసాద్, మురళి, పోస్టాఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

మేళ్లచెరువు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త



మండలంలోని రామాపురంలో గురువారం జరిగిన మండలస్థాయి క్లస్టర్ సిమెంట్ పరి శ్రమల వర్కర్స్ యూనియన్ సభలో సిఐటియు, కార్మిక సంఘ జిల్లా బాధ్యులువట్టెపు సైదులు మాట్లాడుతూ ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మె వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాగేశ్వరరావు, ప్రకాశ్, అజీముద్దీన్, మరియదాసుతోపాటు పెద్ద సంఖ్యలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీలకు ప్రత్యేక అధికారుల నియామకం

మర్రిగూడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కావడంతో ప్రభుత్వం గ్రామపంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 20 గ్రామపంచాయితీలకు గాను రెండు గ్రామపంచాయితీలకు ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. మ ర్రిగూడ, రాజుపేట తండా గ్రామాలకు ఎంపిడివో వెంకటేశ్వరరావు, వట్టిపల్లి, కొండూరు గ్రామాలకు ఏవో హేమలత, ఖుదాభక్షుపల్లి, వెంకేపల్లి గ్రామాలకు డిటి తారకరామన్, దామెరభీమనపల్లి, కమ్మగూడ గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ జె. పాల్, లెంకలపల్లి, కొట్టాల గ్రామాలకు పిఆర్ ఏఈఈ కె. యశ్వంత్, యరుగండ్లపల్లి, అజిలాపురం గ్రామలకు టి. రాఘవేందర్, శివన్నగూడ, మేటిచందాపురం గ్రామాలకు తహసీల్దార్ శ్రీనివాసులు, అంతంపేట, నామాపురం గ్రామాలకు ఎంపిఎస్‌వో ఎం. గణేష్, తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి గ్రామాలకు సూపరింటెండెంట్ ఎస్‌డి యాకూబ్, రాంరెడ్డిపల్లి, సరంపేట గ్రామాలకు ప్రత్యేక ఆ్ధికారులుగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ జె. వెంకటేశ్వర్లులను ప్రభుత్వం నియమించింది.

## సర్పంచ్, పంచాయితీ సిబ్బందికి సన్మానం

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామసర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి పదవీకాలం 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ పల్లె నాగిరెడ్డి చేతులమీదుగా గురువారం సన్మానం చేయటం జరిగింది. అలాగే గ్రామపంచాయితీ సెక్రటరీలు గిరిజాకుమారి, నాగమణి, సహాయ కార్యదర్శి ముస్తాఫా, సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌గా అందరి సహకారంతో ఉత్తమ గ్రామ పంచాయితీ, ఉత్తమ సర్పంచ్, ఉత్తమ వార్డ్ మెంబర్ అవార్డులు ఎన్నో అందుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కరోనా కష్టసమయంలో గ్రామంలోతమతోపాటు సేవచేసిన సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల పాలన కాలంలో సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు,పెద్దలకు, అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మాజీ సర్పంచ్ పల్లె నాగిరెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎక్కువ సమయం ప్రజాసేవలో



సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి సేవలు అభినందనీయమన్నారు. ఇప్పటిదాకా పంచాయితీ కార్యదర్శిగా సేవలందించిన నాగమణి బదిలీకాగా బదిలీపై నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి గిరిజాకుమారికి స్వాగతం తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కర్నాటి నర్సిరెడ్డి, సామల హరిలీల బ్రహ్మారెడ్డి, చదపంగు సైదమ్మ వెంకటేశ్వర్లు, లక్కమల్ల వరలక్ష్మి, గ్రామపెద్దలు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, కర్నాటి శ్రీనివాసరెడ్డి, సంగెట్టి శ్రీనివాస్, గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికులందరు వెల్ఫేర్ బోర్డు కార్డు పొందాలి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులందరు వెల్ఫేర్ బోర్డు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని భవన నిర్మాణకార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్‌కె.సైదా అన్నారు. హుజూర్‌నగర్ భవన నిర్మాణ కార్మికసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం పొందిన వారు ప్రతి 4సంవత్సరాల లోపల రెన్యూవల్ చేయించుకోవాలని కోరారు. సభ్యత్వం ఉన్న వారికే ప్రభుత్వంనుంచి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. సభ్యత్వం రెన్యువల్‌చేసుకోని ఎంతోమంది ఎటువంటి పథకాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనవరి 10న కార్మికులకు టౌన్‌హాల్‌లో నిర్వహించిన ఆరోగ్య టెస్ట్, రిపోర్ట్స్ కార్మికులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బంక శ్రీనివాసరెడ్డి, కోశాధికారి ఏలియా, ప్రధాన కార్యదర్శివినాయకరావు, ఉపాధ్యక్షులు మన్నెం సైదులు, శ్రీను, కంచపాటి శ్రీను, కక్ర శ్రీను, మేస్త్రీ, పర్వతాలు, నాగుల్‌మీరా, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

## చావా కిరణ్మయి పార్టీలో చేరడానికి స్వాగతిస్తున్నాం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో టిడిపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ జడ్‌పిటిసి చావా కిరణ్మయి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. చావా కిరణ్మయి కాంగ్రెస్ పార్టీలో చేరగా తెలుగుదేశం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగినఆమె భర్తచావా సహదేవరావు(చిన్న) గురువారం హుజూర్‌నగర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు వ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలు హుజూర్‌నగర నియోజకవర్గంలో ఉమ్మడి రాష్ట్రంలో క్రియాశీలకంగా పనిచేసిన చావా కిరణ్మయి కాంగ్రెస్‌పార్టీలో చేడం సంతోషకరమన్నారు. వారికి పట్టణ కాంగ్రెస్‌పార్టీ తరపున స్వాగతం తెలుపుతున్నామన్నారు. రాబోయే పార్లమెంట్ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో, నియోజకవర్గంలో అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. పార్లమెంట్



ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటై రాహుల్‌గాంధీప్రధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు తీసుకువెళతామన్నారు.

## సిసి రోడ్డు ఎస్సీకమిటి అదనపు గదుల నిర్మాణ పనులు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలో 11వ వార్డులో జామవానగర్ ఎస్సీ కాలనీలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఉండి ఎంపి నిధులు రూ. 8 లక్షలు కేటాయించగా రూ.4 లక్షలు ఎస్సీ కమ్యూనిటిహాల్ అదనపు గదులకోసం, సిసిరోడ్డు నిర్మాణం కోసం.4 లక్షలు మంజూరు చేయగా గురువారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనేవిధంగా నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధిలోకి తీసుకు వెళుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన విధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించి ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీని చేసేందుకు కలిసి పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకాగానే రెండు గ్యారంటీలు ప్రస్తుతం అమలులో ఉండగా రాబోయే రోజుల్లో 4గ్యారంటీలు, అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి గల్లా



వెంకటేశ్వర్లు, నాయకులు కస్తాల సీతారాములు, పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య, ఇట్టిమల్ల బెంజిమన్, పోతుల జ్ఞానయ్య, లక్ష్మల్ల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, ధనమ్మ, జైలు, నాయకులు పులిచింతల అంజిరెడ్డి, గొట్టెముక్కల రాములు, ఎడవెల్లి వీరబాబు, కస్తాల సైదులు, రెడపంగు రాము, కస్తాలరవీందర్, కందుకూరి రాము, కస్తాల శరత్‌బాబు, కస్తాల భద్రమ్మ, కస్తాల కుమారి, తేళ్ల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం తెలంగాణకు ద్రోహం చేయడమే

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకోవడం తెలంగాణకు ద్రోహం చేయడమేనని టిజెఎస్ నాయకులు అన్నారు. గురువారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్ ముందు నల్ల రిబ్బన్లతో ఆ పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేసిన కోదండరామ్ చట్టబద్ధంగా గవర్నర్ కోటాలో రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ఆమోదం తెలిపిన తర్వాత కూడా కుట్రపూరితంగా హైకోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన కెసిఆర్, కెటిఆర్‌లను ప్రజలు క్షమించరని వారిని తరిమికొట్టడం ఖాయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణవాదులు, ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు భిక్షనాయక్, మురళి, బాదె రామనర్సయ్య, సతీష్, నాగరాజు, సంతోష్, చందర్‌రావు, శంకర్, కళ్యాణి, తిరుపతి, జరీనా పాల్గొన్నారు.

## అసంపూర్తిగా భవనాలు ప్రారంభించడం హాస్యాస్పదం : కాంగ్రెస్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త)

పదవీకాలం ముగుస్తుందన్న సాకుతో మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అసంపూర్తి భవనాలు ప్రారంభించడం హాస్యాస్పదంగా ఉందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు భూణావత్ శంకర్‌నాయక్, చలపతిరావు, సారెడ్డి శంకర్‌రెడ్డి, జగ్గారెడ్డిలు ఆరోపించారు. మండలంలోని చింతపల్లి, హట్యాతండా, తక్కెళ్లపాడ్‌తండాల్లో అసంపూర్తి గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించడాన్ని ఖండిస్తూ గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధికారులకు సమాచారం ఇవ్వకపోగా ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని తప్పుపట్టారు. ఇంకా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నారనే భ్రమలు వీడాలని హితవు పలికారు. పదవీకాలం ముగిసిందని,




అభివృద్ధి తమ హయాంలో చేసినట్లు చెప్పుకోవాలనే బిఆర్ఎస్ నాయకుల కుట్రను ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూకపంగ శ్రీనివాస్, సిద్దునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.20కోట్ల నిధులు ఇవ్వడం అభినందనీయం

– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి

– సిఎం, మంత్రి, విప్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రాజన్న క్షేత్రం అభివృద్ధికి రూ.20కోట్ల నిధులు ఇవ్వడం అభినందనీయం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి అన్నారు. వేములవాడలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం పట్ల వేములవాడ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం చేయని విధంగా వేములవాడ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు తుందని, వేములవాడ నియోజక వర్గ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో విటిడిఎ సమావేశం ఒక్కసారైనా ఏర్పాటు చేయలేదని, ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో విటిడిఎ మీటింగ్ ఏర్పాటు చేసి, రాజన్న క్షేత్రం అభివృద్ధికి సమావేశం నిర్వహించి, చర్చించడం అభినందనీయమని అన్నారు. దక్షిణ కాశీగా పేరు గాంచిన రాజన్న క్షేత్రంతోపాటు నియోజక వర్గం అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగాలు కల్పిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి ఉద్యోగాలు కల్పించని దుర్మార్గమైన పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.



మాజీ మంత్రి కెటిఆర్ అధికారం కోల్పోయి,మతి భ్రమించయి మాటా డుతున్నాడని, మాటలు అదుపులో పెట్టుకొని ఉండాలని హితవు పలికారు. వేములవాడ రోడ్ల విస్తరణ, బ్రిడ్జీ నిర్మాణానికి మరో 35 కోట్ల నిధులు విడుదల చేస్తానని చెప్పడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కూరగాయల కొమురయ్య, బిసి సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, నాయకులు కూర దేవయ్య, దాడి మల్లేశం, గంటల ప్రకాష్, షేక్ ఫిరోజ్, సిరిగిరి శ్రీకాంత్, గుర్రం తిరుపతి, సారంపల్లి భాను, తూటు సాయి, గీగురు సాయి తదితరులున్నారు.

# వెంకటాపూర్ గ్రామ రైతులకు సూచనలు ఇచ్చిన వ్యవసాయ అధికారి

మంథని రూరల్ – ప్రభాతవార్త

రైతులు వరిపంటలో కాండం తొలుచు పురుగుతో ఇబ్బందులు పడుతున్నారని వీటి నివారణపైన మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని వరిపంట వేసిన రైతులకు ఏవో చింతం శ్రీకాంత్ పలు సూచనలు చేశారు. గురువారం గ్రామంలోని పలు వరిపొలాలను ఆయన సందర్శించారు. రైతులు వీటిని వరిపొలంపైన పిచ్‌రార్ చేస్తే కాండం తొలుచు పురుగు నాశనం అవుతుందని పంటదిగుబడి పెరుగుతుందన్నారు. ఆయన వెంట ఎఇవోలు మదూకర్, శివ, రైతులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి కేసులో నలుగురు రిమాండ్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండల పరిధిలో నిషేధిత గంజాయిని కలిగిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... స్తంభంపల్లికి చెందిన సాయి కుమార్, చింతల్‌ఠానాకు చెందిన ప్రేమ్‌కుమార్, చీర్లవంచకు చెందిన రాజ్‌కుమార్, అనుపురంకు చెందిన రమేష్ అనే వ్యక్తులు నిషేధిత గంజాయి కలిగి ఉండి, వేములవాడ రూరల్ మండలం పరిధిలో ఎస్ఐ మారుతి, సిబ్బందికి పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సిఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ యువత మత్తుకు బానిస అయి జీవితంనాశం చేసుకోవద్దని, యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని, దానిని అనవసరంగా వృథా చేసుకోవద్దని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చటంలో ప్రతీ ఒక్కరూ సహకరించాలని, గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసు వారికి తెలుపాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రుణ మాఫీ చేసి పేదలపై భారం మోపుతున్నారు

– పేదలకు అందని ద్రాక్షలా కేంద్ర ప్రభుత్వ పథకాలు

– ఎఐటియుసి డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

2024-25 పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్టుందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పథకాలు పేదల, రైతుల అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు దేశంలో ఉన్న లక్షలాది మంది ఆ సంఘటిత కార్మికులకి అందని ద్రాక్షలాగే బడ్జెట్ అంకెల గారడీ ఫైళ్లకు పేపర్ల అక్షరాలలో మాత్రమే కనిపిస్తుందని, ఇది మాయల మరాఠీ బడ్జెట్ అని ఎఐటియుసి భావిస్తుందని ఎఐటియుసి పెద్దపల్లి డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీ కడారి సునీల్ అన్నారు. అంగన్‌వాడీలను, ఆశా వర్కర్లను, మధ్యాహ్న భోజనం, మిడ్డే మిల్స్ వర్కర్స్‌ను, స్కీమ్ వర్కర్స్ అందరినీ రెగ్యులరైజ్ చేయకపోవడం విచారకరమని అన్నారు. పండించిన రైతుల పంటలకు కనీస మద్దతు ధర, గిట్టుబాటు ధర, రైతులు ఆశించిన మేరకు పెంచకపోవడం



దారుణమని అన్నారు. ఎరువులు, ఫెస్టిసైడ్, పురుగుల మందుల ధరల నియంత్రణలో ఎలాంటి మార్పు లేదని అన్నారు. విద్య, వైద్యం బడ్జెట్లో ఎలాంటి మార్పు లేదని అన్నారు. లక్షల కోట్లు, కార్పొరేట్ శక్తులకు రుణ మాఫీ చేసి, వారి భారాన్ని పేదలపై వేస్తున్నారని, గ్లోబల్ స్కీం పేరుతో దేశ వ్యాప్తంగా మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. జిఎస్‌టి పేరుతో పేదల మధ్య తరగతి జేబులకు చిల్లులు, పూర్తిగా పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి చేసిన అంకెల గారడితో మాయల మరాఠీ 2024-25 బడ్జెట్‌గా ఎఐటియుసి అభివర్ణిస్తుందని అన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం లబ్ధి పొందడానికి బడ్జెట్

– జీఎస్టీ పెంపుతో మధ్య తరగతి కుటుంబాలపై పెను భారం

– పేదలకు అందని పథకాలు – సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త. 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వచ్చే ఎన్నికల్లో బిజెపి లబ్ధి పొందే విధంగా ఉందని, ఈ బడ్జెట్ వల్ల సామాన్య ప్రజలకు గానీ, దేశ వ్యాప్తంగా ఉన్న చిరుద్యోగులకు గానీ ఎలాంటి ప్రయోజనం లేదని సిపిఐ జిల్లాకార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. దేశంలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, అసంఘటిత కార్మికులు, అర్ధాకలితో అలమటిస్తుంటే కనీసం వారిని పట్టించుకున్న పాపాన పోలేదని కేంద్ర ప్రభుత్వంపై దుయ్యబట్టారు. ఇది అక్షరాల అంకెల



గారడి బడ్జెట్ అని, దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గ్లోబల్ స్కీం పేరుతో దేశ వ్యాప్తంగామౌళిక వసతులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, జీఎస్టీ పెంపుతో మధ్య తరగతి కుటుంబాల జీవన పరిస్థితి అధోగతి అయిందని, ఇప్పటికైనా ఈ బడ్జెట్ సవరించాలని డిమాండ్ చేశారు.

# సమయ పాలన పాటించని ప్రభుత్వ పాఠశాల టీచర్లపై చర్యలు తీసుకోవాలి

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డిఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న టీచర్లు సరైన సమయ పాలన పాటించకుండా స్కూళ్లకు వస్తూ పోతున్నారని, జిల్లా వ్యాప్తంగా బయో మెట్రిక్ విధానాన్ని అనుసరిస్తున్నారని చెబుతున్న కూడా కేవలం బయో మెట్రిక్ విధానాన్ని తప్పించుకోవడానికి మిషన్లు, రిపేర్ల పేరిట స్కూళ్లలో నుంచి తీసివేస్తున్నారని, సమయ పాలన పాటించకపోవడం వలన పాఠశాలలలో విద్యార్థులుక్రమశిక్షణ కోల్పోయి మధ్యలోనే చదువును ఆపివేసే పరిస్థితి ఏర్పడుతుందని, దీని ద్వారా డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలపై మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే టీచర్లు ఇష్టారీతిన సమయ పాలన పాటించకుండా



ప్రభుత్వ పాఠశాల అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని, కావునా సమయ పాలన పాటించని టీచర్లపై, పాఠశాలలపై పర్యవేక్షణ చేయని మండల విద్యాధికారులపై సరైన పద్ధతిలో చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, నాయకులు సిద్ధార్థ్, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ-కోరుట్ల ప్రధాన ఆర్అండ్‌బి రహదారిని రాష్ట్ర క్వాలిటీ కంట్రోలింగ్ చీఫ్ ఇంజనీర్ సతీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్, సహాయ, ఇంజనీరింగ్ రవి తదితరులు గురువారం పరిశీలించారు. వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారికి మెయింటెనెన్స్ కింద మార్చి నెలలో మరమ్మత్తులు చేపట్టగా రాష్ట్ర క్వాలిటీ కంట్రోలింగ్ అధికారులు రహదారిని పరిశీలించి, శాంపిల్స్‌ను సేకరించారు. అలాగే రోడ్డు కొలతలను కూడా తీశారు. జిల్లాలో కొదురుపాక, ఎల్లారెడ్డిపేట, అల్మాస్‌పూర్, చందుర్తి, రుద్రంగి రహదారులను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోలింగ్ అధికారుల వెంట ఆర్అండ్‌బి ఈఈ శ్యాంసుందర్, డిఈ శాంతయ్య, ఏఈ సతీష్ ఉన్నారు.



# ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో నిరుద్యోగ యువతులకు ఉచిత టైలరింగ్ శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా నాగారం సెంటర్‌లో ఉచితంగా మహిళలకు, యువతులకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణలో శిక్షణ తీసుకునే వారికి ఉచిత భోజన వసతి, హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని, సుమారు 3 నెలల పాటు శిక్షణ కాలం ఉంటుందని, ఉత్సాహం ఉన్న వారు తమ పేర్లు నమోదు చేయాలని, మరిన్ని వివరాలకు 9440806506ను సంప్రదించాలని పేర్కొన్నారు.



# పేద విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రశంస



**మర్రిగూడ,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గురువారం హైద్రాబాద్ ప్రజా భవన్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు విద్యార్థుల కోసం చేస్తున్న కృషి అభినందనీయం అన్ని ప్రశంసించారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. పిఆర్ఆర్ ఫౌండేషన్ విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని,, తన దగ్గర ఆర్థికంగా లేకున్నా దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషకరమని,భవిష్యత్తులో పిఆర్ఆర్ ఫౌండేషన్ విద్య,వైద్య కోసం మరెన్నో కార్యక్రమాలు చేయాలని, ప్రభుత్వం నుండి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేవారికి గౌరవం ఉంటుందని ఆయన అన్నారు. పాండురంగారావు లాంటివారు విద్యార్థుల కోసం మరెన్నో చేయాలన్నారు.డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క ఆవిష్కరణ అనంతరం హైద్రాబాద్ జిల్లా సికింద్రాబాద్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75మందికి, అదేవిదంగా మేడ్చల్ జిల్లా ఈసిఎల్ కాప్రా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 130మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగుతుందని ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గండికోట రాజేష్, గున్నాల అజయ్, చెల్లం చింటూ,ఉపాద్యాయులు శ్రీనివాస్‌చారి,సురేష్,జనార్ధన్‌రెడ్డి, ప్రభావతి, జ్యోత్స్న, ,రాజగోపాల్, శోభాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికులకు విముక్తి

### పనిలో పెట్టుకుంటే కఠినచర్యలు

### జిల్లా ఎస్పీ చందనాదీప్తి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** నిరాదరణకు గురైన,తప్పిపోయిన,వెట్టిచాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్,ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి అని జిల్లా ఎస్పీ చందనా దీప్తి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల జనవరి 1వ తేదీ నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-ఃటీ కార్యక్రమం ద్వారా 59 మంది బాలలను గుర్తించడం జరిగిందని, వీరిలో 58 మంది బాలురు,ఒక బాలికను గుర్తించి 49క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్ ,లాడ్జ్,మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవు అని హెచ్చరించారు.నెల రోజులుగా జిల్లాలో సబ్ డివిజన్‌వారీగా మూడు పోలీస్ టీమ్స్ పనిచేయడం జరిగినది,లేబర్,చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్,శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి పనిచేశారన్నారు.నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న,వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని బాలకార్మిక వ్యవస్థకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. ఇలాంటి పిల్లలను గుర్తించి పోలీస్ బరోసా సెంటర్,షీటీమ్స్ ,డివిజన్ అధికారుల ద్వారా పిల్లలకు, తల్లిదండ్రులు, ఇండస్ట్రియల్ యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు.

# ప్రతి గ్రామంలో 100 మంది కూలీలు హాజరు కావాలి

-బాలాజీనగర్,పిఏపల్లి,అంగడిపేట గ్రామాల నర్సరీలను పరిశీలన

-నిర్లక్ష్యం వహిస్తే ఫీల్డ్‌అసిసెంట్లుపై చర్యలు తప్పవు

-దేవరకొండ క్లస్టర్ ఎపిడి రవిందర్



**పెద్దఅడిశర్లపల్లి,పిబ్రవరి01,ప్రభాతవార్త:** తెలంగాణ హరితహారం కోసం మొక్కలను సిద్ధం చేసుకోవాలని దేవరకొండ క్లస్టర్ ఎపిడి రవిందర్ అన్నారు. గురువారం నాడు మండలంలోని బాలాజీనగర్‌తండా, పిఏపల్లి, అంగడిపేట, అక్కంపల్లి గ్రామపంచాయతీలోని నర్సరీలోని మొక్కలు విత్తనోత్పత్తి మంచిగా ఉండడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న మొక్కల వివరాలను,రికార్డులను పరిశీలించారు, అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలోని ప్రతివారం నిర్వహించే ఉపాధిహామి సమావేశాన్నికి హాజరైయ్యారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 31 గ్రామపంచాయ తీలోని నర్సరీలలో మొక్కల విత్తనోత్పత్తి 100 శాతం వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్‌అసిసెంట్లు తగ్గు చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవి నేపథ్యంలో మొక్కలు చనిపోకుండా నిరంతరం నీరు అందించాలని,గ్రీన్ మ్యాట్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు,జాబ్ కార్డు కల్గిన ప్రతి కుటుంబాన్నికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని, మండలంలో ఉపాధీ హామి కూలీల సంఖ్యను ప్రతి గ్రామంలో 100 మందికి పెంచాలని ఆయన సూచించారు, నర్సరీ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబందించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్,క్లస్టర్ టిపి జహీర్, ఈసీ నాగేంద్రచారి,టిఏలు దశరథరెడ్డి, గిరిబాబు,అలివేలు పంచాయతీ కార్యదర్శులు శ్రీదేవి,వినోద్, ఫీల్డ్‌అసిస్టెంట్లు రామయ్య,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 1 :** శాసన సభ్యుడిగా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు తీసుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఅర్‌ను నాగార్జునసాగర్ నియోజకవరన్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా భగత్ కేసీఅర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు.



# ప్రజా సమస్యలు పరిష్కరిస్తా

...ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



**మోతె,1ఫిబ్రవరి,ప్రభాతవార్త:** గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. గురువారం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద 20లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామ పంచాయతీ భవనాన్ని విశాలంగా ,ఆహ్లాదకరంగా నిర్మించారన్నారు. గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా అందించాలని,అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామనని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామస్తులు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, సంబందిత అధికారులతో మాట్లాడతామన్నారు. గ్రామంలోని పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను మాజి సర్పంచ్ కీసర లక్ష్మి, వార్డు మెంబర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముప్పాని ఆశ, జడ్పీటిసి పుల్లారావు,పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపిడివో హరిసింగ్, మామిడి వెంకటేశ్వర్లు, గణేష్, కాంగ్రెస్ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలకు ప్రత్యేకాధికారుల కేటాయింపు



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలు చేపట్టకపోవడంతో పరిపాలనలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించింది. చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలను ఎనిమిది క్లస్టర్లుగా గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు చిట్యాల ఎంపిడివో బి.లాజర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వనిపాకల, వట్టిమర్తి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నర్సింహ్మా, నేరడ, ఎలికట్టె గ్రామాలకు ఆర్అండ్‌బి ఏఈ సంతోష్ కుమార్, ఉరుమడ్ల, వెంబాయి, తాళ్ళవెల్లెంల గ్రామాలకు ఎంపిడివో బి.లాజర్, పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాలకు ఎంపివో ఏ.పద్మ, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాలకు ఎంఏఓ పడిగిమర్రి గిరిబాబు, వెలిమినేడు, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు గ్రామాలకు వెటర్నరీ డాక్టర్ అమరేందర్, ఏపూరు, పేరేపల్లి గ్రామాలకు నాయబ్ తహశీల్దార్ రాగ్యానాయక్, గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాలకు తహశీల్దార్ జి. దశరథను ప్రత్యేకాధికారులుగా నియమించారు. వీరంతా నేడు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:** గజ్వేల్ ఎమ్మెల్యేగా శాసన సభ స్పీకర్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును బుధవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్త అమిత్‌రెడ్డి కూడా వేరే సమయంలో మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.